జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 29 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 294 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆరావళి కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం

ఆరావళి పర్వతాలకు సంబంధించి సుప్రీంకోర్టు ఆమోదించిన నిర్వచనీయంపై వివాదం చెలరేగిన వేళ ఈ అంశాన్ని పునఃపరిశీలించేందుకు అత్యున్నత న్యాయస్థానం సిద్ధమైంది. ఈ అంశంపై సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. కాజ్ లిస్ట్ ప్రకారం, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్,


మిగతా1 2లో..

## మెగా శానిటేషన్ డ్రైవ్

జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం..

జీహెచ్ఎంసీ అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌ను సుందర నగరంగా మార్చేందుకు భారీ పారిశుద్ధ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అదే మెగా శానిటేషన్ డ్రైవ్. నేటినుంచి జనవరి 31 వరకు నెల రోజుల పాటు ఈ డ్రైవ్ జరగనుంది. హైదరాబాద్‌లో దాదాపు కోటి మందికిపై

మిగతా 2లో..



# ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యం

ఆ దిశగా వేగవంతంగా అడుగులు

అన్ని రాష్ట్రాలు భాగస్వామ్యం కావాలి

అందరూ కలిసి పనిచేస్తేనే సాధ్యమౌతుంది

నేషనల్ సెక్రటరీల సమావేశంలో ప్రధాని మోదీ

ఢిల్లీలో జరిగిన జాతీయ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాలన, డెలివరీ, తయారీలో నాణ్యత, శ్రేష్టతకు వికసిత్ భారత్ పర్యాయపదమని వ్యాఖ్యానించారు. యువత బలంతో భారత్ రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌ను అధిరోహించిందని ప్రశంసించారు. గ్లోబల్ ఎక్స్‌లెన్స్, పోటీతత్వానికి మేడిన్ ఇండియా ఓ చిహ్నంగా మిగతా 12లో..


# సభకు వేళాయే..

## జలాలపైనే ప్రధాన చర్చ!?

నేటినుండి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశం

వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్న పాలక, ప్రతిపక్షాలు




- ఒక్కసారిగా వేడెక్కుతున్న రాజకీయాలు
- కృష్ణా, గోదావరి జలాలపై సభాసమరమే!!
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చర్చకు చాన్స్
- ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు రెడీ
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధం
- కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమౌతున్న ప్రభుత్వం
- కేసీఆర్ వర్సెస్ రేవంత్ గా మారనున్న సమావేశాలు
- కేసీఆర్ సభకు హాజరుపైనే ప్రత్యేక దృష్టి
- రెండేళ్ల విరామం తర్వాత అసెంబ్లీకి కేసీఆర్
- సమావేశాలకు పక్కా వ్యూహంతో కేసీఆర్

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు హాజరుకావాలని నిర్ణయించుకోవడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్యంగా జనవరి 2న కృష్ణా, 3న గోదావరి జలాలపై జరగనున్న చర్చ ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీయనుండగా.. మేడిగడ్డ వైఫల్యాలు , పాత ఒప్పందాల ఆధారాలతో సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల హామీల అమలుపై కేసీఆర్ విమర్శలు, అధికార పక్షం ఇచ్చే సాంకేతిక సమాధానాలతో సభలో యుద్ధ వాతావరణం నెలకొననుంది.

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా సాగనున్నాయి. దూకుడైన నేతగా రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సీఎం హెూదాలో, వ్యూహాల్లో రాజకీయ చాణక్యుడిగా పేరొందిన మాజీ సీఎం కేసీఆర్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత ప్రతిపక్ష నేతగా ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు. తొలి బడ్జెట్ సమావేశాల్లో కేవలం గవర్నర్ ప్రసంగంలో పాల్గొన్న కేసీఆర్, ఇప్పుడు అసెంబ్లీ చర్చల్లో పాల్గొనేందుకు హాజరవుతున్నట్లు గులాబీ పార్టీ నేతలు చెబుతుండటంతో ఈ అసెంబ్లీ సమావేశాలు రక్తి కట్టనున్నాయి. గతంలో వైఎస్ వర్సెస్ చంద్రబాబు, ఏపీ అసెంబ్లీలో వైఎస్ జగన్ వర్సెస్ చంద్రబాబు మధ్య చర్చలు, వాగ్యుద్ధాలు ఆద్యంతం ఆకట్టుకునేవి. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఆ రకమైన చర్చ తెలంగాణ అసెంబ్లీలో కానరాలేదు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలోనూ సమావేశాలు చప్పగా జరిగేవి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నేతగా కేసీఆర్ శాసనసభలో పాల్గొనకపోవడంతో సమావేశాలు కళ తప్పాయి. అయితే ఈ సమావేశాల్లో కేసీఆర్ కూడా హాజరు కావాలని నిర్ణయించుకోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ మాజీ సీఎం కేసీఆర్ మధ్య చర్చలు హాట్ హాట్‌గా సాగుతాయన్న చర్చ నెలకొంది. గత కొంతకాలంగా రాజకీయంగా సైలెంట్‌గా ఉన్న గులాబీ బాస్ కేసీఆర్, ఇటీవలే ప్రెస్ మీట్ ద్వారా తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. ఇవే అంశాలను శాసనసభ వేదికగా కేసీఆర్, అధికార పార్టీకి ప్రశ్నలు సంధించే మిగతా 2లో..

# జలాంతర్గామిలో ప్రయాణించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. సబ్‌మెరైన్‌లో సాహస ప్రయాణం చేశారు. గతంలో రఫేల్ యుద్ధ విమానంలో గగనవిహారం చేసిన ఆమె, ఈసారి సముద్రపు లోతులను చూశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్నాటకలోని కార్వార్ నేవీ బేస్‌కి వెళ్లి అక్కడి నుంచి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ప్రయాణించారు. రాష్ట్రపతి వెంట చీఫ్ ఆఫ్ నేవీ స్టాఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి కూడా ఉన్నారు. ఈ కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. జలాంతర్గామిలో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. గతంలో అబ్దుల్ కలాం సబ్‌మెరైన్‌లో ప్రయాణిస్తే.. ఇప్పుడు ముర్ము ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో పయనించారు. రెండు నెలల క్రితం కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇలాంటి సాహసమే చేశారు. రఫేల్ యుద్ధ విమానంలో ఆమె గగన విహారం చేశారు. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్ ఫైటర్ జెట్‌లో రాష్ట్రపతి ప్రయాణించారు. దీనికి సంబంధించిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక, 2023 మే 8న ద్రౌపదీ ముర్ము అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానంలో విహరించారు. ఈ ప్రయాణం చేసిన రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు సాధించారు. అంతకుముందు 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఇదే ఫైటర్‌జెట్‌లో గగనయానం చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా 2006లో పుణె వాయుసేన స్థావరం నుంచి సుఖోయ్-30 యుద్ధ విమానంలో విహరించారు. అటు ఫైటర్ జెట్‌లో గగనతలంలో సాహస ప్రయాణం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఈసారి సబ్‌మెరైన్‌లో సాహసయాత్ర చేశారు.

## ఎర్నాకుళం అగ్నికి ఆహుతి

- ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ రైలులో మంటలు
- రైలు 2 బోగీలు పూర్తిగా దగ్ధం!
- ఘటనలో ఒకరు సజీవ దహనం
- ఎలమంచిలి సమీపంలో నిలిపివేత

విశాఖపట్నం- దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటా- ఎర్నాకుళం(18189) ఎక్స్‌ప్రెస్ ట్రైన్ అగ్నికి ఆహుతైంది. ప్రయాణికులు గాఢనిద్రలో ఉండగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు

మిగతా 12లో..

## సిగాచీ పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ అరెస్ట్

అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపిన సిగాచీ

ఆరు నెలల కిందట పెను విషాదాన్ని నింపిన సిగాచీ ఇండస్ట్రీస్ అగ్నిప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిగాచీలో అగ్నిప్రమాదం కేసులో ఆ సంస్థ సీఈవో అమిత్‌రాజ్‌ను పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జూన్ 30న జరిగిన ఈ

మిగతా 12లో..

# తెలంగాణ పోలీస్ శాఖలో భారీ మార్పులు

- మూడు కమిషనరేట్ల పరిధిలో కొత్త జోన్లు
- 12 జోన్లుగా మూడు కమిషనరేట్ల పునర్విభజన
- హైదరాబాద్ కమిషనరేట్‌లోకి రాజేంద్రనగర్ జోన్లు
- రాచకొండ కమిషనరేట్ లోకి యాదాద్రి జిల్లా




తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇటీవల జరిగిన జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు కమిషనరేట్‌లలో మార్పులు చేశారు. మొత్తం మూడు కమీషనరేట్‌లను 12 జోన్లుగా విభజించారు. అందులో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరు జోన్లు, రాచకొండ పరిధిలో మూడు జోన్లు, సైబరాబాద్ పరిధిలో మూడు జోన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న శంషాబాద్ రాజేంద్రనగర్ జోన్లు ఇకపై హైదరాబాద్ కమిషనరేట్‌లో భాగం కానుంది. ఇప్పటివరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లాలో పోలీస్ జిల్లా ఎస్పీగా మార్చారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు అధికారులు చెబుతున్నా.రు

మిగతా 2లో..

# అసెంబ్లీ సమావేశాలపై సీఎం కీలక సమీక్ష

సాగునీటి ప్రాజెక్టులపై పరిశీలించిన సీఎం



తెలంగాణ శాసనసభ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న కీలక ముందస్తు సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న నీటిపారుదల శాఖ అంశాలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన నదీజలాల వాటా, వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, ఏపీతో కొనసాగుతున్న జల వివాదాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుసరించిన విధానాలు, అప్పట్లో తీసుకున్న నిర్ణయాలపై సీఎం విస్తృతంగా మిగతా 2లో..

# అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్

ఫాం హౌస్ నుంచి హైదరాబాద్‌కు మాజీ సీఎం

బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఈ నెల 29వ తేదీ నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ శాసనసభా సమావేశాల్లో పాల్గొనడం ద్వారా, ప్రతిపక్ష హెూదాలో ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టాలని ఆయన భావిస్తున్నారు. అధికార పక్షం ఖరారు చేసే ఎజెండాను బట్టి తమ పోరాట పంథాను నిర్ణయించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కేసీఆర్ ఆదివారం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసానికి చేరుకున్నారు. దాంతో కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు అని అంతా భావిస్తున్నారు. మిగతా 2లో..



# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసచర్యలను ప్రతిఘటించాలి

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది. చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవడమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.

# సభకు వేళాయే..

మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఉంది. కృష్ణా నదీ ప్రాజెక్టులను కేంద్ర బోర్డుకుఅప్పగించడం వంటి అంశం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు అనే అంశంపై సభలో చర్చించేందుకు బీఆర్ఎస్ పట్టుబట్టనుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90.81 టీఎంసీల నికర కేటాయింపులతో ఈ ప్రాజెక్టును రూపొందించామని, భవిష్యత్తులో దీనిని 170 టీఎంసీలకు పెంచాలనేది తమ వ్యూహమని కేసీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. దాదాపు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసి 88% నుంచి 90% వరకు పనులు పూర్తి చేశామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పనులను పూర్తి చేసే విషయంలో జాప్యం చేస్తోందన్నది కేసీఆర్ వాదన. ఇదే అంశాన్ని శాసనసభలో చర్చకు పెట్టాలని కోరే అవకాశం ఉంది. కేంద్రం ఈ ప్రాజెక్టు డీపీఆర్ ను వెనక్కి పంపినా రేవంత్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని, ఇది రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని ఇప్పటికే కేసీఆర్ విమర్శించారు. దీనిపైన శాసనసభలో కేసీఆర్ అధికార పార్టీకి ప్రశ్నలు సంధించనున్నారు. ఇంతకుముందు ప్రెస్ మీట్‌లో సీఎం కేసీఆర్ చేసిన ఆరోపణలపై శాసనసభలో చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో చర్చకు సిద్ధమని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మంత్రులతోనూ ఈ మేరకు చర్చించినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ ఏ కోణంలో ప్రశ్నలు సంధిస్తుంది, ఎలా దాన్ని తిప్పికొట్టాలి అన్న అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించినట్లు తెలిసింది. మంత్రులంతా ఈ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యుల ఆరోపణలను తిప్పికొట్టేందుకు పూర్తి సమాచారంతో సిద్ధపడాలని సూచించారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీల వాటాకే కేసీఆర్ అంగీకరించి, రాష్ట్రానికి 'మరణశాసనం' రాశారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కేసీఆర్ ఆరోపణలకు సమాధానం ఇచ్చారు. వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ శాసనసభ సమావేశాల్లోనే తెలంగాణ నీటి అంశాలు, ప్రాజెక్టులపై చర్చించడంతో పాటు రెండేళ్ల కాంగ్రెస్ పాలనపైన శాసనసభలో ప్రస్తావన తేనుంది. రైతు సమస్యలను గులాబీ పార్టీ ప్రధానంగా సభలో ఎత్తిచూపే అవకాశం ఉంది. రుణమాఫీ, రైతు భరోసా విషయంలో రైతులకు లబ్ధి చేకూరలేదని నిలదీసే అవకాశం ఉంది. ఎరువుల కొరత, ధాన్యం కొనుగోలు అంశాల పైన బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీయాలన్న యోచనలో ఉన్నారు. అదే రీతిలో ఆరు గ్యారంటీల అమలు తీరుపైన కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగట్టాలన్న యోచనలో గులాబీ పార్టీ వ్యూహాలు సిద్ధం చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక కాంగ్రెస్ సభ్యులు పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అంశాలపైన విరుచుకపడే వ్యూహంతో ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ ట్యాపింగ్, ఈ-కార్ రేస్ కేసుల ప్రస్తావన సభలో తేనున్నారు. పదేళ్లలో అప్పులు, ప్రాజెక్టుల విషయంలో చేసిన తప్పులు ఎత్తిచూపేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు అధికార సభ్యులు చెబుతున్నారు. అయితే ప్రధానంగా జల దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ పట్టుబట్టాలని చూస్తుండగా, నీళ్ల నిజాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసి



దీనిపై శాసనసభలో మరింత వివరణాత్మకంగా కేసీఆర్ ఆరోపణలను తిప్పికొట్టే అవకాశం ఉంది. తెలంగాణకు 512 టీఎంసీలు రావాలన్నది కాంగ్రెస్ సర్కార్ చేస్తోన్న వాదన. ఇక పాలమూరు ప్రాజెక్టుకు జూరాల నుంచి నీరు తీసుకోవాల్సింది పోయి, కమీషన్ల కోసం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి తీసుకోవడం వల్ల ప్రాజెక్టు జాప్యమైందన్నది రేవంత్ సర్కార్ కేసీఆర్ పై చేస్తోన్న విమర్శ. కేసీఆర్ తన హయాంలోనే నీటి వాటాలను తగ్గించేలా కేంద్రానికి లేఖలు రాశారని, ఇప్పుడు నిందలు తమపై వేస్తున్నారని చెబుతున్నారు. శాసనసభలో కేసీఆర్ చేసే ప్రతి ఆరోపణను తిప్పికొట్టే వ్యూహంతో కాంగ్రెస్ సర్కార్ సిద్ధమవుతోంది. "అసెంబ్లీకి రావాలి" అన్న సవాల్‌ను స్వీకరించి, సభలోనే కాంగ్రెస్ ప్రతిపక్షాలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం చూస్తోంది. పాలమూరు ప్రాజెక్టు వల్ల మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు జరగబోయే జల అన్యాయంపై కేసీఆర్ బావోద్వేగంగా ప్రసంగించే అవకాశం ఉంది. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ తిరస్కరణకు, రాష్ట్రానికి కృష్ణా జలాల విషయంలో జరిగిన అన్యాయానికి కారణం కేసీఆరే అని గట్టిగా ఆధారాలతో చెప్పేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆవేశపూరితంగా ప్రసంగించే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణకు తానే రక్షణ అని కేసీఆర్ చెప్పే ప్రయత్నం చేసే అవకాశం ఉండగా, తెలంగాణకు కేసీఆరే అన్యాయం చేశారని తిప్పికొట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించవచ్చు. ఏది ఏమైనా ఇద్దరు రాజకీయ నేతల మాటల మంట శాసనసభలో రాజకీయ సెగ లేపనుంది.

## ఆరావళి కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ లతో కూడిన త్రిసభ్య వెకేషన్ బెంచ్ ఈ కేసును విచారించనుంది. ఈ కేసును 'ఆరావళి కొండలు, శ్రేణుల నిర్వచనం, అనుబంధ అంశాలు'గా



పేర్కొన్నారు. వాస్తవానికి, నవంబర్ 20న ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఆరావళి కొండలు, శ్రేణులకు సంబంధించిన ఏకరీతి నిర్వచనాన్ని సుప్రీంకోర్టు ఆమోదించింది. నిపుణుల నివేదికలు వచ్చేంత వరకు ఈ ప్రాంతాల్లో కొత్త మైనింగ్ లీజులపై నిషేధం విధించింది. ప్రపంచంలోనే అత్యంత పురాతన పర్వత వ్యవస్థను రక్షించే క్రమంలో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కమిటీ సిఫార్సు చేసిన నిర్వచనాన్ని కోర్టు ఆమోదించింది. వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కమిటీ నివేదిక ప్రకారం, 100 మీటర్ల కంటే తక్కువ ఉండేవాటిని పర్వతాల్లా పరిగణించరు. ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ఏ భూభాగాన్నైనా "ఆరావళి కొండ"గా పరిగణించాలి. అలాగే, అటువంటి రెండు లేదా అంతకంటే ఎక్కువ కొండల మధ్య దూరం 500 మీటర్ల లోపు ఉంటే వాటిని "ఆరావళి శ్రేణి"గా పిలవాలి. కొండ దిగువ అంచు పరిధిలోకి వచ్చే భూభాగం, దాని వాలులు, అనుబంధ భూరూపాలు అన్నీ ఆరావళి కొండల్లో భాగంగానే పరిగణిస్తారు. రెండు కొండల మధ్య దూరాన్ని వాటి దిగువ అంచుల మధ్య ఉన్న కనిష్ఠ దూరం ఆధారంగా లెక్కించాలని కమిటీ సూచించింది. థార్ ఎడారి తూర్పు వైపునకు విస్తరించకుండా అడ్డుకునే ఒక 'హరిత కవచం' లా ఆరావళి పర్వతాలు పని చేస్తున్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ఈ పురాతన పర్వత వ్యవస్థ కీలక పాత్ర నిర్వహిస్తోందని, అందుకే వీటికి శాస్త్రీయమైన నిర్వచనం, పటిష్టమైన రక్షణ అవసరమని కోర్టు అభిప్రాయపడింది.

## మెగా శానిటేషన్ డ్రైవ్

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు జీవిస్తున్నారు. ప్రజలు 24 గంటలు రోడ్లపై విహరిస్తూ ఉంటారు. దీంతో రోడ్లపై చెత్తాచెదారం ఎక్కువగా ఉంటుంది. నూతన సంవత్సరం వస్తున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఈ కార్యక్రమం చేపట్టడం గమనార్హం. హైదరాబాద్‌లో వార్డుల పునర్విభజన చేపట్టిన విషయం తెలిసిందే. అది చేపట్టిన తర్వాత చేపడుతున్న మొదటి పెద్ద కార్యక్రమం ఇదే. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీరోజు 300 వార్డుల్లో పారిశుద్ధ పనులు చేపట్టనున్నారు. వార్డుల్లో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను దీని ద్వారా తొలగించనున్నారు. అలాగే భవనాలు, ఇళ్లు కూల్చివేతలు చేపట్టిన సమయంలో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా తొలగించనున్నారు. ఇక పార్కులు, ఫుట్‌పాత్‌లపై ఉన్న చెత్తాచెదారాలను కూడా శుభ్రం చేయనున్నారు. ప్రజలు తరచుగా చెత్త వేసే ప్రదేశాలను గుర్తించడం, అక్కడ చెత్త వేయకుండా మొక్కలు నాటడం, గోడలకు రంగులు వంటి పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్లైఓవర్లు, మెట్రో పిల్లర్ల మధ్య కూడా క్లీనింగ్ పనులను జీహెచ్ఎంసీ చేపట్టనుంది. ఇక రోడ్లపై చెత్తచెదారం వేయడం వల్ల దోమల వ్యాప్తి చెందుతున్నారు. దీని వల్ల ప్రలు డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడుతున్నారు. ఇటీవల నగరంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. వర్షాకాలంలో డెంగ్యూ కేసులు మరింతగా పెరుగుతున్నాయి. దీంతో పాటు నగరాన్ని సుదరంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ చేపడుతోంది.

## అసెంబ్లీ సమావేశాలపై సీఎం కీలక సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

ఆరా తీశారు. గత పాలనలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న చర్యలు, వాటి ప్రభావం, ప్రస్తుత స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై సీఎం లోతైన సమీక్ష చేశారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదన దశ నుంచి ఇప్పటి వరకు చోటు చేసుకున్న పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న కీలక నిర్ణయాలు, పనుల పురోగతి, గత రెండేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి తదితర అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రాజెక్టు అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని కోణాల్లో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజా భవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్ అంశంపైనా సమీక్షలో చర్చ జరిగినట్లు సమాచారం.

## అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..



రెండేళ్లు గడువు ఇచ్చినా హామీలు అమలు చేయలేదని.. అమలు సాధ్యం కావని తెలిసినా 420 హామీలిచ్చి ఓట్లు వేయించుకుని ప్రజల్ని మోసం చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేసీఆర్ ఇటీవల విమర్శలు గుప్పించారు. రైతు బంధు ఎగ్గొట్టిన ప్రభుత్వం అన్నదాతలకు కనీసం యూరియా బస్తాలు ఇవ్వలేని చేతకాని స్థితిలో ఉందని సెటైర్లు వేశారు. మహిళలకు పైసలు ఇవ్వలేదు, కానీ లక్ష మందిని కోటీశ్వరులు చేస్తామని గొప్పలకు పోతున్నారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే తాము కట్టిన ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. వరి సాగులో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిన రాష్ట్రం మళ్లీ అన్ని పంటలలో వెనక్కి పోయిందన్నారు. పెన్షన్లు పెంచుతామని హామీలిచ్చి వృద్ధులను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి చెల్లిందన్నారు. పాలన సక్కగ చేయమంటే నా చావు కోరుకోవడం ఏంటో తనకు అర్థం కావడం లేదని కేసీఆర్ మండిపడ్డారు. కృష్ణా జలాల్లో మన వాటా దక్కించుకోవడానికి కూడా చేతకాని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వ నేతలు ఉన్నారని, మళ్లీ పాత రోజులు, కరువు, వలసల్ని తీసుకొస్తున్నారని ప్రతిపక్షనేత ఆరోపించారు.

# కేసీఆర్ హయాంలో బంగారు తెలంగాణ

## తెలంగాణను దోచుకుంటున్న రేవంత్ రెడ్డి

## కేసీఆర్ మరో పోరాటానికి సిద్ధమయ్యారు

## మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

తన ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ పోరాడి సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణను చేస్తే రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దోచుకుంటోందని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. పాలమూరును మళ్లీ వలసల జిల్లాగా మార్చిన ఘనత రేవంత్‌కే దక్కుతుందని ప్రకటించారు. పాలమూరు నీళ్ల కోసం కేసీఆర్ పోరాటానికి సిద్ధమని తెలిపారు. రైతు బంధు పోయి రాబంధు పాలన వచ్చిందని.. యూరియా క్యూలైన్లే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును పండబెట్టిన కాంగ్రెస్‌పై కేసీఆర్ మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారని.. దీంతో కాంగ్రెస్%-%బీజేపీ చీకటి స్నేహం బయటపడిందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాగర్ కర్నూల్ సభలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలమూరు జిల్లాను కేసీఆర్ సస్యశ్యామలం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయిందని తెలిపారు. 'తట్టెడు మట్టి కూడా తీయకుండా నికృష్టపు మాటలు మాట్లాడుతున్నాడు. కాంగ్రెసోళ్లు పాలమూరును మళ్లీ వలసల జిల్లాగా మార్చారు' కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులను పండబెట్టి పాలమూరు జిల్లాను ఎండబెట్టారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో పాలమూరు ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. టెండర్లను రద్దు చేసి ప్రాజెక్టును పండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నీటి కేటాయింపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి రాజీ పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును కాపాడుకుని రైతులకు అండగా నిలబడేందుకు, తెలంగాణ నీటి వాటాల ప్రయోజనాలను కాపాడేందుకు కేసీఆర్ మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే పాలమూరుకు కేసీఆర్ రాబోతున్నారని.. ఆయన చేయబోయే ఈ పోరాటానికి పాలమూరు బిడ్డలంతా అండగా నిలబడాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.



# తెలంగాణ పోలీస్ శాఖలో భారీ మార్పులు

మొదటిపేజీ తరువాయి..

షాద్‌నగర్ చేవెళ్ల మహేశ్వరం జోన్‌ను కలుపుతూ నూతన కమిషనరేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పోలీస్ కమిషనరేట్ల మార్పులో భాగంగా శంషాబాద్ జోన్ కొత్తగా హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలో కలిపారు. దీంతోపాటు రాజేంద్రనగర్ జోన్ కూడా ఈ కమిషనరేట్లో కలిపారు. దీంతో గోల్కొండ జోన్, చార్మినార్ జోన్ ఖైరతాబాద్ జోన్, రాజేంద్రనగర్ జోన్, సికింద్రాబాద్ జోన్, శంషాబాద్ జోన్లు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న ప్రధాన నాలుగు జో తో కలిపి మరో రెండు జోన్లు పెరగడంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధి మరింత పెరగనుంది. మరోవైపు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కూడా భారీగా మార్పులు జరిగాయి. ఈ కమిషనరేట్ పరిధిలో శేర్లింగంపల్లి కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు ఉండగా మొయినాబాద్ నుంచి పటాన్‌చెరు వరకు షేర్ లింగంపల్లి జోన్‌లో కలిపారు. మాదాపూర్‌లో కూకట్‌పల్లి జోన్లో కలిపారు. కుత్బుల్లాపూర్ యధాతథంగా ఉంది. ఇక రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ మల్కాజ్‌గిరి ఉప్పల్ జోన్‌లు ఉన్నాయి. ఇంతకుముందు ఈ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లా ప్రాంతాలను యాదాద్రి జిల్లా ఎస్పీ పరిధిలోకి మార్చారు. మరోవైపు మహేశ్వరం జోన్ షాద్ నగర్ చేవెళ్ల జోన్లను కలుపుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పాటు చేసినందుకు కసరత్తు జరుగుతుంది.



## నిర్మల్ నూతన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పత్తిపాక సాయికిరణ్




**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా నూతన ఏఎస్పీగా పత్తిపాక సాయికిరణ్ ఈ నెల 25వ తేది రోజున అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ డీపీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించిన నూతన ఏఎస్పీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

## వీర్ బాల్ దివస్





**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ గురుద్వార్ ఆధ్వర్యంలో ఈరోజు వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ప్రసంగిస్తూ దేశంలో మొగలాయిలు దండయాత్ర చేస్తూ ముఖ్యంగా ఔరంగజేబు హిందువుల మీద విచక్షణ రహితంగా అత్యాచారాలు చేస్తూ గుళ్ళు గోపురాలను కులుస్తూ హిందువులను నరకడం ప్రారంభించడం జరిగింది. హిందూ ధర్మ రక్షణకై ఆరోజు సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ ఔరంగజేబుకు మొగులాయిలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సందర్భంలో గురుగోవింద్ సింగ్ ను మతం మారిస్తే మొత్తం సిక్కులు మతం మారతారని భావించిన ఔరంగాజేబ్ అతన్ని బంధించే ప్రయత్నం చేయడంతో అతను దొరకకపోవడంతో అతని పిల్లలైనటువంటి జోరవర్ సింగ్ పతే సింగ్ లను తీసుకువచ్చి మీ తండ్రికి బదులు మీరు మతం మారుమని అడిగితే వాళ్ళు ఒప్పుకోక పోవడంతో మా తండ్రి మాదిరిగానే మేము కూడా ధర్మరక్షణకు పాటుపడుతామని చెప్పడంతో వాళ్ళిద్దరినీ అమృత్సర్లో ప్రజల ముందు సజీవంగా గోడ నిర్మించి హతమార్చడం జరుగుతుంది బిజెపి దేశవ్యాప్తంగా వీర్ బాల్ దివసును పార్టీ పరంగా నిర్వహించి వారికి నివాళులు అర్పించడం జరుగుతుంది. అంతేకాకుండా కర్తార్పూర్ సాహెబ్ కారిడార్ను వందల కోట్ల రూపాయలతో నిర్మించి సిక్కుల కోసం పాకిస్తాన్లో ఉన్న గురుద్వారాలను సందర్శించే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేయడం జరిగింది. పంజాబ్ లో ఉన్న సిక్కు పవిత్ర స్థలాలన్నిటిని పర్యాటక కేంద్రాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తీర్చిదిద్దడం జరుగుతున్నది. దేశంలో గురుద్వారాలన్నిటిలో వంట సామాగ్రికి జీఎస్టీని తగ్గించి సిక్కులను ఆదుకోవడం జరుగుతున్నది. సిక్కులు హిందువులు వేరు కాకుండా అందరూ ధర్మా రక్షణ కోసం పాటుపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షులు గురుదీప్ సింగ్ భాటియా పరంజిత్ సింగ్, బిజెపి సీనియర్ నాయకులు అయ్యన్న గారి భూమయ్య,ఆడెపు సుధాకర్,తోట సత్యనారాయణ,రచ్చ మల్లేష్, పట్టణ అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి శ్రావన్,సిక్కు సోదరులు పాల్గొనడం జరిగింది.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం



**సోన్, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన సోన్ లో కన్య స్వామి శేఖర్ సన్నిధానమైన సోన్ లో అయ్యప్ప పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. నర్సయ్య గురుస్వామి, రాము అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలు నెయ్యి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామియే శరణమయ్యప్ప శరణమంటూ స్వాములు భక్తి గీతాలను ఆలపించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి మండల కేంద్రమైన సోన్ తో పాటు ఆయా గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ భిక్షను ఏర్పాటు చేశారు. ఈ పడిపూజలో స్వాములు భీమేశ్వర స్వామి, రాజ స్వామి,గంగయ్య స్వామి,శేఖర్ స్వామి,రాజేశ్వర స్వామి,నరేష్,డాక్టర్ చిన్న శీను,సతీష్, జితేష్, రాము తో పాటు గురు స్వాములు అయ్యప్ప స్వాములు మాత స్వాములు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు





**ఖానాపూర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖానాపూర్ లోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పేరును మారుస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం మహాత్ముడి పెరు పై చేస్తున్న కుట్రలకు నిరసనగా మున్సిపల్ కార్యాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పులా మాల వేసి గాంధీ ప్లాకార్డులను ప్రదర్శించారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు ను తొలగిస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,ఆత్మ కమిటీ అధ్యక్షులు తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా కదర్ల గంగ నర్సయ్య,గోపి నాయక్,నేత శ్యామ్,అద్వల శంకర్,రాజ్ కుమార్, ద్యావతి రాజేశ్వర్ శ్రీను,జహీర్ భాయ్ నయిమ్,జూని నజీర్,దాసరి రాజన్నతదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూరులో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్







**ఉట్నూరు, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) :** ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్త లతో కలిసి డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రుణపడి ఉంటారని, దేశానికి ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే కాంగ్రెస్ నాయకుల లక్ష్యంగా పెట్టుకొని, కేంద్ర ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పథకాలను నిర్వీర్యం చేయుటకు చేస్తున్న కుట్రలను ఎప్పటికీ అప్పుడు ప్రశ్నించాలని పిలు పునిచ్చారు. దేశాన్నీ అన్ని వి ధాలుగా అభివృద్ధి చేసింది కాం గ్రెస్ హయంలోనే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చంద్రయ్య, ప్రభాకర్, నూతన సర్పంచ్‌లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ రోడ్డును బాగు చేయండి - ఎంపీకి వినతి

### - స్పందించిన ఎంపీ గోడం నగేష్ - తొందరగా పనులు చేపట్టాలని ఆదేశం



**సిరికొండ, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :** సిరికొండ నుంచి రాంపూర్ వెళ్లే రహదారి పూర్తిగా మారిందని వెంటనే ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. నూతన రోడ్డు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని దీంతో రోడ్డు ఉతకల మయంగా మారి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్‌కు ఆదిలాబాద్‌లోని తన నివాసంలో ఒక వినతి పత్రం సమర్పించారు. సిరికొండ నుండి రాంపూర్ గ్రామానికి వెళ్ళే తారు రోడ్డు పూర్తిగా గుంతల మయం కావ డం వల్ల అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులె న్స్, బైక్ లాంటి వాహనాలు రా వడానికికు చాలా ఇబ్బంది ప డుతున్నారని, ప్రజలు చాలా అవస్థలకు గురవుతున్నారని వివరించారు. దీంతో ఎంపీ గోడం నగేష్ వెంటనే స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడారు. నూతనంగా తారు రోడ్డు మం జూరైన పనులు ఎందుకు చేప ట్టడం లేదని కాంట్రాక్టర్లు నిలదీ శారు. దీంతో కాంట్రాక్టర్ త్వర లో పనులు ప్రారంభిస్తామనీ ఎంపీ తో చెప్పారు. పనులు త్వరగా వేగవంతంగా ప్రారం భించేలా చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు.

## కూలిపోయిన బ్రిడ్జ్‌కు పలిగిన రోడ్డుకు తన సొంత నిధులతో మరమ్మతులు చేసి నిర్మిస్తున్న సర్పంచ్

### - గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం - ఆచెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచెర్ల రజినీ మహేష్ అభినందిస్తున్న గ్రామస్తులు







**డిసెంబర్ 28,సిర్పూర్(టి) నియో జకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని అచ్చెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద బండలో పలిగిపోయిన రోడ్డును, కూలిపోయిన బ్రిడ్జిను ప్రజలచే నూతనంగా ఎన్నికై పదవి బాధ్యతలు చేపట్టిన అచెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రాచెర్ల రజినీ మహేష్ తన సొంత నిధులతో పునర్నిర్మాణ పనులను ప్రారంభించి నిర్మించడంతో గ్రామస్తులు వారి సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అనంతరం ఆచెల్లి గ్రామ సర్పంచ్ రాచెర్ల రజినీ మహేష్ మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కూలిపోయిన బ్రిడ్జితో పాటు పెద్ద బండకి వెళ్లే ప్రధాన రహదారికి రోడ్డు పలికిపోయి గుంతలు ఏర్పడడంతో వాహన దారులకు,కాలినడక వెళ్లే ప్రజలకు ఇబ్బందికరంగా ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని తన సొంత నిధులతో కూలిపోయిన బ్రిడ్జిను గుంతలు పడిన, రోడ్డును పునర్ నిర్మించడానికి పనులు వేగవంతం చేసి నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ పునర్నిర్మాణ పనుల వల్ల వాహనదారులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చర్యలపై గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసు కునివెంటనే పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపి ఆచెల్లి గ్రామ సర్పంచ్ రాచెర్ల రజినీ మహేష్‌కు అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సురక్షితమైన వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## దుప్పట్ల పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్ దొడ్ల రాము



**సోన్, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి) :** సోన్ మండల కేంద్రంలో దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్ దొడ్ల రాము,ఈ కార్యక్రమంలో స్వాములు నర్సయ్య గురు స్వామి, రామస్వామి,శీను స్వామి, పోశెట్టి స్వామి,గుడి పూజారి శివ పంతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరిన హై కోర్ట్ అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్



**డిసెంబర్ 27, సిర్పూర్(టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి :** హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో, హైకోర్టు అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వం అదేవిధంగా రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పోరాటాలు తనకు ప్రేరణగా నిలిచాయి. వారి ప్రజా పోరాటాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నానని అన్నారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని అన్నారు జావీద్ అలీ ఖాన్ చేరిక కాంగ్రెస్ పార్టీకి మరింతశక్తి చేకూరుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ఎడ్యుకేట్ శ్రీకాంత్ పటేల్ పాల్గొన్నారు.

## లింబుగూడ, మేడిపల్లి, రావణ్ పల్లిలో 12 ఇందిరమ్మ ఇంటి స్థలాల మార్కౌట్ను పరిశీలించిన ఎంపీడీఓ సత్యనారాయణ

### - పాల్గొన్న హౌసింగ్ ఏఈ షాజీ వుద్దీన్,సెక్రటరీ,సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ నాగేష్



**డిసెంబర్ 28, సిర్పూర్(టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని లింబుగూడ,మేడిపల్లి,రావణ్పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న నిరుపేదల సొంత ఇంటి కలను సహకారం చేయడానికి హౌసింగ్ ఏఈ షాజీ ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శితో కలిసి 12 ఇందిరమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి మార్కెట్ చేశారు. సిర్పూర్ (టి) మండల అభివృద్ధి అధికారి పి. సత్యనారాయణ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగేష్‌తో కలిసి ముగ్గు పోసి మార్కెట్ చేసిన ఇందిరమ్మ ఇంటి స్థలాలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు ఆత్మగౌరవంతో నివసించడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి పారదర్శకతతో అమలుపరుస్తుందని ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ, పి.సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ షాజీ ఉద్దీన్, గ్రామపంచా యతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్ మానేపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగేష్ పాల్గోన్నారు.



## సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం - ఆత్రం సుగుణక్క

### - కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపు





**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రేమల గార్డెన్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య సమరం నుంచి నేటి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు చేసిన సేవలను గుర్తు చేశారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, లౌకికత, రాజ్యాంగ విలువల పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి వర్గానికి న్యాయం చేయడమే పార్టీ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలతో మరింత దగ్గరగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ సెల్, మైనారిటీ విభాగాల నాయకులు సహా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో చట్ట ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు

### - మందమర్రి ఎస్సై రాజశేఖర్ హెచ్చరిక



**మందమర్రి, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి) :** 2026 నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో శాంతియుతంగా జరుపుకోవాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించి నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అదే రోజు సాయంత్రం నుంచే ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాలు జప్తు చేసి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని చెప్పారు. పట్టణ పరిధిలో డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని, అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రోడ్లపై రచ్చ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బైక్ రేసింగ్‌లు, సైలెన్సర్లు తొలగించి అతి వేగంగా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు. న్యూ ఇయర్‌ను చట్టానికి లోబడి సంతోషంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పొగమంచు నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

### -మక్తల్ ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా పరిధిలోని జాతీయ రహదారి 167 పై ప్రస్తుతం ఉదయం వేళల్లో తీవ్రమైన పొగమంచు (ఫాగ్) కమ్ముకుంటున్న నేపథ్యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున సమయంలో ద ృశ్యమానత చాలా తక్కువగా ఉండటంతో రోడ్డు ప్రమాదాలకు




అవకాశం ఉన్నందున, అత్యవసరం కాని ప్రయాణాలను వాహనదారులు వాయిదా వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, లారీలు, బస్సుల డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ,పొగమంచు సమయంలో వాహనాలను తక్కువ వేగంతో నడపాలి, హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు వినియోగించాలి, ముందువాహనానికి తగినంత దూరం పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతోందని, వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కూచిపూడి నృత్యంలో.. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదు

- 4068 కళాకారులు గచ్చిబౌలిలో పాల్గొన్న వైనం
- కూచిపూడి బృందంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు కూతురు బేబీసహస్ర

నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళ వైభవం -2 పేరిట శనివారం నిర్వహించిన ప్రదర్శనలు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాలకు చెందిన కూచిపూడి కళాకారులు4608 పాల్గొని 40 నిమిషాల పాటు న ృత్యం చేస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదు



చేశారు. తద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి స్వప్నిల్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గతంలో 2023లో ఈ సమస్త ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు నమోదు చేయగా ఈ సంవత్సరం సమస్తగిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదు చేయడం అభినందనీయమని ప్రతినిధి పేర్కొన్నారు. కాగా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కూతురు బేబీసహస్ర ఉండడం అభినందనీయమని అచ్చంపేట ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా మంత్రి వాకిటి శ్రీహరి కార్పొరేషన్ చైర్మన్లు శివసేనారెడ్డి కల్వ సుజాత గుప్తా పాల్గొన్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిరావి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహణ.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిరావే దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి



శుభాకాంక్షలు తెలిపారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సాధన నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ అభివ ృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూ వచ్చిందని అన్నారు సామాజిక న్యాయం సమానత్వమే కాంగ్రెస్ పార్టీ విధానమని వారు పేర్కొన్నారు 140 సంవత్సరాలు సుదీరె చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు కోసం నిలిచిందని భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కట్టుబడి పని చేస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ బాలపిరు వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపి ఎస్ రవీందర్ రెడ్డి నక్క విషa ఎస్ వెంకటయ్య కావలి మహేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తత్త్వవాద మాస పత్రికకు ప్రధాన సంపాదకుడిగా

### -విద్వాన్ కె.రాఘవేంద్ర ఆచార్య నియామకం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): ఉడిపి పెజావర మఠాధీశ్వరులు పూజ్య విశ్వతీర్థ స్వామి ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ మాసపత్రిక సంపాదకుడిగా మక్తల్ పట్టణానికి చెందిన కె.రాఘవేంద్ర ఆచార్యకి ఉడుపి పేజావర మఠాధీశ్వరులు పరమ పూజ్య శ్రీ విశ్వేశ తీర్థ స్వామివారు నియామక పత్రాన్ని అందజేశారు. అఖిల భారత మాధ్వ మండలి అనే సంస్థ ద్వారా కొనసాగుతున్న కర్నాటక ఉడిపిలో జరుగుతున్న మహా వేదికలో తత్వవాద తెలుగు మాసపత్రిక ప్రధాన సంపాదకులుగా ఉడిపి పెజావర్ మఠ శిష్యులు మక్తల్ పట్టణానికి చెందిన విద్వాన్ కే. రాఘవేంద్ర ఆచార్య నిరమితులయ్యారు. 50ఏళ్లుగా సనాతన ధర్మ జగద్గురుశ్రీ మద్వాచార్యుల సందేశాలను భక్తులకు అందిస్తున్నారని. 25 ఏళ్లుగా ప్రధాన సంపాదకుడిగా కొనసాగుతున్న బీఈ.నాగేంద్ర ప్రసాద్ ఆచార్య నుంచి ప్రియ శిష్యులు కె.రాఘవేంద్ర ఆచార్య ను ప్రధాన సంపాదకులుగా నియమిస్తు పత్రాని అంద చేశారు. ఈ సందరరేగా స్వామీజీ మాట్లాడుతూ దేశం నలు మూలల అఖిలభారత మాధ్వ మండలి అనే సంస్థను స్థాపించి మండలి ఆధీనంలోతత్త్వవాద



మాసపత్రికను కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో పలువురు జగద్గురువులు పాల్గొన్నారు. తత్వవాద తెలుగు మాసపత్రిక ప్రధాన సంపాదకు లుగా ఎంపికైన విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య ఈ సందరరేగా మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం సనాత ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసే కార్యంలో నా వంతు క ృషి చేస్తానన్నారు .జగద్గురుల ఆశీస్సులతో తత్వవాద మాసపత్రికను తెలుగునాట ఇంటింటికి చేరవేసేందుకు క ృషి చేస్తానని పేర్కొన్నారు .తనపై నమ్మకంతో ప్రధాన సంపదడిగా బాధ్యతలు అప్ప జెప్పిన మఠాధీశ్వరులు విశ్వతీర్థ స్వామి వారికి ఆయన క ృతజ్ఞతలు తెలిపారు.

## నిలిచిపోయిన పెద్ద మునగాల చేడు, ఇస్రం పల్లి రాకపోకలు

**రోడ్డును మూసివేసిన రైతు**

**గతంలో ప్రజావానిలో ఫిర్యాదు**

**పట్టించుకోని అడ్డాకుల, కౌకుంట్ల తహసీల్దార్**

అడ్డాకుల. డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి ) ఒక రైతు చేసిన పనికి మండల పరిధిలోని పెద్ద మునగాల చెడు గ్రామం నుండి కౌకుంట్ల మండలంలోని ఇసురంపల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. తాతల కాలం నుండి పెద్ద మునగాలచేడు గ్రామం నుండి ఇస్రం పల్లి గ్రామానికి నక్ష బాటలో చూపిన విధంగా బండ్లబాట, కాళీ బాటలు ఉన్నాయి. అదేవిధంగా అడ్డాకుల, రాచాల, కన్మనూరు గ్రామాలకు సైతం నక్షబాటులో చూపిన విధంగా రోడ్లు ఉ న్నాయి. ప్రస్తుతం వివిధ గ్రామాలకు రాకపోకలు ఈ రోడ్ల గుండా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం మునగాలచేడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి ఈ బాట నా పట్టా పొలంలో ఉందని రోడ్డుని మూసివేసి అందులో వ్యవసాయం చేస్తున్నాడు. అప్పటినుండి నేటి వరకు రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇస్రంపల్లి గ్రామం నుండి పెద్ద మునగాల చేడు గ్రామానికి కిలోమీటర్ న్నర, అడ్డాకులకు మూడు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండేది. ప్రస్తుతం ఈ రోడ్డు మూసివేయడంతో ఇస్రంపల్లి ప్రజలు అడ్డాకుల పెద్దమనగాలచేడు గ్రామాలకు రావాలంటే రాచాల, పొన్నకల్ జాతీయ రహదారి గుండా 14 కిలోమీటర్లు రావాలి. 1999 – 2000 సంవత్సరంలో పెద్ద మునగాలచేడు గ్రామం నుండి ఇశ్రంపల్లికి రెండు లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో మట్టి రోడ్డు వేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇస్రంపల్లి నుండి పెద్ద



మునగాలచేడు గ్రామం మధ్యలో ఉన్న పెద్దవాగులో బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ విషయం గురించి మే 12 2025 నాడు రఘు అనే వ్యక్తి, జూన్ 16, 2025 నాడు పెదమునగలచేడు గ్రామస్తులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంక్వయిరీ చేసి సమస్య పరిష్కరించాలని కౌకుంట్ల, అడ్డాకుల తహసిల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఇంతవరకు రెండు మండలాలకు చెందిన తహసిల్దార్లు ఈ సమస్యకు పరిష్కారం చూపెట్టలేదు. ఎంతోమందికి ఉ పయోగపడే రోడ్డును పునరుద్ధరించాలని ఇస్రంపల్లి పెద్ద మునగాలచేడు గ్రామస్తులు కోరుతున్నారు.

నా భూమిలో రోడ్డు ఉంది దానిని మూసివేస్తా

ఇస్రంపల్లి, పెద్ద మునగాల చేడు రోడ్డును అధికారులు పునరుద్ధరించకపోతే అడ్డాకుల, పెద్ద మునగాలచేడు రోడ్డు నా పట్టా భూమిలో ఉంది. జెసిబి తో రోడ్డును తవ్వి అడ్డాకులకు రాకపోకలు నిలిచేలా చేస్తానని పెద్ద మునగాల చేడు గ్రామానికి చెందిన రైతు భగవంతు రెడ్డి హెచ్చరించారు. తాత ముత్తాతల నుండి నడుస్తున్న ఇస్రంపల్లి రోడ్డును ఎలా బంద్ చేయిస్తారని ప్రశ్నించారు. రెండు గ్రామాలకు చెందిన రోడ్డును త్వరలో అధికారులు పునరుద్ధరించాలని కోరారు.

భగవంతు రెడ్డి, రైతు. పెద్ద మునగాలచేడు.

తాత, ముత్తాతల నుండి నడిచిన రోడ్డు. ఎలా బంద్ చేయిస్తారు

మేము పుట్టకముందు మా తాత ముత్తాతల నుండి మొన్నటి వరకు రెండు గ్రామాలకు ఈ రోడ్డు గుండా రవాణా సౌకర్యం ఉండేది. ఒక రైతు తన స్వార్థం కొరకు రోడ్డు బందు చేయించడం ఎంతవరకు న్యాయం. నక్షబాటలో చూపిన విధంగా ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెనకటికి రోడ్లు ఉ ండేవి. అలాంటి రోడ్డును మూసి వేయడం సమంజసం కాదు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి రోడ్డును పునరుద్ధరించాలి.

గొల్ల క ృషa య్య, సర్పంచ్. ఇస్రంపల్లి.

## కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ఆవిరపేంచి నేటికి సరిగా 139 ఏళ్లు పూర్తయింది

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు

కొల్లాపూర్ డిసెంబరు 28 ప్రజా జ్యోతి మున్సిపల్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ చివరస్త దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు బచలకూర బాలరాజు ఎగరవేసి భారీ కేకు కట్ చేసి పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు తో ఆవిరపేంచిన విషయం తెలిసిందే తదనంతరం స్వాతంత్ర్యం రావడం ఆ తర్వాత రాజకీయ పార్టీగా ఆవిరపేంచడం స్వాతంత్ర్యం సాధించిన పార్టీగా అధికారంలోకి రావడం ఇసుదీరెకాలం భారత దేశాన్ని పరిపాలించడం లాంటి పరిణామాలు నరసింహారావు ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. 1991–1996. 2024. ఏప్రిల్ నాటికి మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న సారాధ్యంలో కాంగ్రెస్ పార్టీ విజయాలు కరa టక తెలంగాణ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీ





పాలుపంచుకున్నారు కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు సందరరేగా మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఆవిరరేచి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన పార్టీ నేతలు నేటికి సరిగ్గా 139 ఏళ్లు పూర్తయింది 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ చోట చేసుకున్నాయి ఇలా కాంగ్రెస్ పార్టీ అంచెలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా బలమైన కేడర్ ఉన్న పార్టీగా కాంగ్రెస్ నిలిచింది ప్రస్తుతం మల్లికార్జున కార్గే ఆ పార్టీకి సారధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. మాజీ ప్రధానమంత్రి పీవీ అధికారంలో ఉన్నది జారa ండ్ తమిళనాడు రాష్ట్రాలలో అధికార కూటమిలో భాగస్వామిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుంది.కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఉ న్నారు.ఖ

## కలర్ కలర్ రంగులతో ముస్తాబవుతు

### వెలిగిపోతున్న రామాలయ మందిరం

కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి మునిసిపల్ పట్టణ పరిధి పాత బస్టాండ్ దగ్గరలో ఉన్న రామాలయ మందిరము కలర్ కలర్ రంగులతో ముస్తాబవుతూ అవుతూ వెలిగిపోతున్న రామాలయ మందిరము లోపల అందాల శిల్పాలతో కూడిన విగ్రహాలు కలర్ ఫుల్ గుడి పిల్లర్లు పక్కలో రావి చెట్టుకు నిరంతరం పూజలు గుడి గోపురానికి కలర్ లు వేస్తున్న పెయింటర్ బాయ్ గరగుడిలో సీతారాముల వారి విగ్రహాలు చూడ చక్కని అందాలతో మెరిసిపోతున్న సీత రాములవారు స్థానిక ప్రజలకు నిరంతరం భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేసే వారికి కోరికలు తీర్చే భగవంతుడు సీతారాముల వారు స్థానిక ప్రజలకు ఉన్న నమ్మకం.



## కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలలో పాల్గొన్న షఫీ అహ్మద్




అడ్డాకుల డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి ) కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావే దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు, అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన షఫీ అహ్మద్ డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలతో కలిసి ఆవిరావే దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

## వెటర్నరీ డాక్టర్ లేక అవస్థలు పడుతున్నారైతులు

**ఆరోగ్యకరంగా చికిత్స లేక చనిపోతున్న మూగజీవా లు**

**హాస్పిటల్ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు**

కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి నార్లాపూర్ గ్రామంలో పశువులు గొర్రెలు మేకలు అనారోగ్యాలతో ఉన్నాయి చూయించుకోవడానికి డాక్టర్ లేక రైతులు ఇబ్బందులు వెటర్నరీ డాక్టర్ లేక మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు డాక్టర్లు నియమించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎందుకంటే రైతులు కాచుకునే ఆవులు గేదెలు మేకలు గొర్రెలు ఇలా చెప్పుకుంటూ పోతే మూగజీవాలు చాలా ఉ న్నాయి కాబట్టి అవి ఆరోగ్యపరంగా చికిత్స లేక చనిపోతున్న సందరాలు చాలా ఉన్నాయి కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి క ృషa రావు చొరవ తీసుకొని నార్లాపూర్ గ్రామంలో వెటర్నరీ డాక్టర్ ను నియమించాలనీ గ్రామ ప్రజల తరఫున తెలంగాణ మాదిగ దండోరా తరపున జూపల్లి క ృషa రావుకి విజ్ఞప్తి కేవలం కాంపౌండర్ ఉదయం వచ్చి





తాళం తీసి మధ్యాహ్నం వెళ్ళిపోతున్నాడు ఇక్కడ హాస్పిటలును పట్టించుకునే నాధుడే కరువయ్యాడు కాబట్టి ఈ విషయంపై మంత్రిగారు స్పందించి నార్లాపూర్ గ్రామానికి వెటర్నరీ డాక్టర్ను నియమించాలని గ్రామ ప్రజలు అతను 24 అవర్స్ సేవలందించేలా తీసుకోవాలని మంత్రికి మరొక్కసారి నార్లాపూర్ గ్రామ ప్రజలు తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు

కొల్లాపూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి పెంట్లవెల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ర్యాలీగా కొత్త బస్టాండ్ దగ్గరికి వచ్చి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు కాంగ్రెస్ పార్టీ 181వ ఆవిరావే దినోత్సవ వేడుకలలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మదగం నరసింహ యాదవ్ మాట్లాడుతూ. 1885 డిసెంబర్ 28న స్థాపించినటువంటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎన్నో విప్లవాత్మక నిరa యాలు తీసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసి 49 సంవత్సరాలు దేశంలో అధికారంలో ఉ న్నటువంటి ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు ఆంగ్లేయులను తరిమి కొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే గాక ఆంధ్ర పాలకులచే తీవ్ర అన్యాయానికి గురైనటువంటి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి తెలంగాణ రాష్ట్రం ఇచ్చినటువంటి ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అరకొర సంక్షేమ పథకాలు అందించినా అవి కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికే అందించారన్నారు కానీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సన్న బియ్యం ఉచిత విద్యుత్ రాజీవ్ ఆరోగ్యశ్రీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు కుల మతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి



చేరుతున్నాయన్నారు గత ప్రభుత్వ హయాంలో సక్రమంగా నిధులు రాక గ్రామపంచాయతీలో సర్పంచులు సొంతంగా ఖర్చులు పెట్టి పెట్టిన డబ్బులు తిరిగి రాక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు నేటి కాంగ్రెస్ పార్టీ నేత ృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పెద్ద గ్రామపంచాయతీలకు 10 లక్షల రూపాయలు చిన్న గ్రామ పంచాయతీలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించి గ్రామ అభివ ృద్ధికి తోడ్పడుతానని చెప్పడం చారిత్రాత్మక నిరa యం అన్నారు. మొన్న జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో తర్వాత ఏఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థులను గెలిపించుకొని మంత్రివర్యులు జూపల్లి క ృషa రావు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలను మరింత అభివ ృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచారం





అక్కన్నపేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) : త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ 101 గ్రంథాల ప్రచారాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల పరిధిలో ఆదివారం ఇంటింటా త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచార వాహనం ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరూ

**ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు**

తెలుసుకోవాలని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తి యోగం, అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, రామస్వామి, కుమారస్వామి, వంశీకృష్ణ, రవీందర్,రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, రాధిక, ఆశ్రిత, శ్రీదేవి, నక్షత్ర, అద్వితీయ, ప్రచారంలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మరియు జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన లక్ష్యాలు, ఆశయాలు అలాగే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజల హక్కైన జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించాలనే బీజేపీ ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు జాతీయ రహదారిపై శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత, లౌకికత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) : జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పర్వతగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరంలో,దేశ నిర్మాణంలో చేసిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. అనంతరం శ్రీనివాస నాయక్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతు 141 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, లౌకికత్వం మరియు సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి. తెలంగాణ ప్రజల సేవలో పార్టీ మరింత బలోపేతం కావలని తేలిపారు. జిల్లా



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతు దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహా నాయకుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సామ్యవాద భావ జాలంతో ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను అందించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్, పట్టణం అధ్యక్షులు కుసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు, పలువురు సీనియర్ పార్టీ నాయకులు, పార్టీ పదాధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెంకటాపురం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ముందు ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను మండల అధ్యక్షుడి చేతుల మీదుగా ఎగరవేసి ఇందిరాగాంధీ విగ్రహం ముందు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకుల మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎందరో మహానేతలు కీలక పాత్ర పోషించారని వారి సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలతో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. ప్రజల హక్కుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అదే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి, యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ, సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు, మద్దుకూరి ప్రసాద్, వేల్పూరి సత్యనారాయణ, ఉప్పల హరి, మాజీ ఎంపిటిసిలు కొండపర్తి సీతాదేవి, గార్లపాటి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## జిల్లాలో పెద్దపులి సంచారం

### - ప్రజలు ఆందోళన చెందవద్దు - జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్




భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో పెద్దపులి సంచారం జరిగినట్లు సమాచారం అందిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనప్పటికీ, ఆందోళన చెందవద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు లేదా పొలాల వైపు వెళ్లవద్దని, పెద్దపులి కదలికలపై అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



వెంకటాపురం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అంకన్నగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్(33)చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడైన నవీన్ శనివారం మధ్యాహ్నం గ్రామస్తులతో కలిసి గోదావరి నది కోరెగడ్డ సమీపంలో ఉన్న నీటిమడుగులో చేపలు పట్టేందుకు వెళ్లాడని,నీటిలో దిగగానే అకస్మాత్తుగా పిట్స్ రావడంతో మోకాళ్ళ లోతు నీటిలో కుప్పకూలిపోయి నీటిలో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఇతనికి గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధి ఉన్నట్టు అతని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. ఈ ఘటనపై మృతుని భార్య బొగ్గుల మౌనిక(మేరీ)ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నీటిమడుగు నుండి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని,మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



పర్వతగిరి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) : పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో భారత్ పెట్రోల్ పంప్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. వలసలను అరికట్టి, పేదరికం తగ్గించి, పేదలకు స్థానికంగానే ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో యూపీఏ హయాంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ నాయకత్వంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. కానీ బీజేపీ ప్రభుత్వం ఈ పథకం పేరులో నుంచి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించి, చరిత్రను చెరిపివేయాలని చూస్తోందని మండిపడ్డారు. గతంలో కేంద్రమే పూర్తి భారాన్ని మోసేదని, ఇప్పుడు 60:40 నిష్పత్తితో రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతున్నారని, పాత పద్ధతిలోనే పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిదురు శంకర్, పట్టణం అధ్యక్షులు కుసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచులు,వార్డ్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు, పలువురు సీనియర్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన గూడేల్లి యాకయ్యను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి : పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వి రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి యాకయ్య ఇటీవల ప్రమాదశాత్తు కాలుజారి పడడంతో కాలు ఫ్రాక్చర్ కాగా సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చి విశ్రాంతితీసు కుంటుండగా పరామర్శించిన ఆదివారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిగ్రామ సర్పంచ్ చిర్రవేణు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లేత ఆకుల రత్నాకర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు బీరం వెంకట్ రెడ్డి ఉల్లెంగల యాదగిరి, తుమ్మ భూపాల్ రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి ,ఉల్లెంగల నరసయ్య,బండ యాదగిరి ,యాకూబ్ రెడ్డి, గాడి పెళ్లి వెంకన్న, వలబోజు శ్రీనివాస్, గబ్బెట బాబు బోయిని మల్లేష్, కొమురయ్య సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ శ్రీధర్ పతదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం




పరకాల, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణ బస్టాండ్ సెంటర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా గాంధీ చిత్రపటాలతో ఆందోళన చేపట్టారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ, గాంధీ పేరు పలికితే మోదీ, అమిత్ షా ఉలిక్కిపడతారని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు వరంగా నిలిచిన జాతీయ ఉపాధి హామీ పథకానికి బీజేపీ ప్రభుత్వం నిధుల కోతలు పెడుతూ, గాంధీ పేరును తొలగించడం అప్రజాస్వామికమని అన్నారు. కుల, మత రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి కేంద్రంలో అధికారం లోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగ రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్‌రావు కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గొప్ప నాయకులను అందించిన పార్టీ కాంగ్రెస్ అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్




ఎల్కతుర్తి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) : ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ వారి తండ్రి అంబాల మొగిలి, మరియు జీలుగుల గ్రామ బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ గౌడ్, రాజు, ప్రవీణ్, తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ శాసనస భ్యులు వోడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ, వారి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, తంగేడ నగేష్, ఎల్తూరి స్వామి, గొల్లె మహేందర్, కడారి రాజు, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, జిలుగుల ఉపసర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి, మునిగడప శేషగిరి, వేముల శ్రీనివాస్, వేముల సమ్మయ్య, రాజేశ్వరరావు, మాధవరావు, బొంకూరి రజిత, సందెల నరేష్, ప్రవీణ్ కుమార్, కుక్కల చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి-సాంబయ్య, ఉపసర్పంచ్ గోగుల రాజమద్దుల కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి సంస్కరణల ద్వారా రైతులకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. అలాగే ఎంఎన్ఆర్జీఈఏ ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించిందని, విద్య,ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశానికే కాదు, గ్రామ స్థాయి అభివృద్ధికి కూడా కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకర్, వార్డు సభ్యులు చేకూర్తి శేఖర్, మోతే నాగమణి,సమ్మయ్య, కన్నూరి పద్మ,రవి, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వాడలో మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి



రాయపర్తి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయ పర్తి మండల కేంద్రంలోని కుమ్మ రివాడలోవరద కాలువ మురుగు నీటితో నిండి పోవడం వల్ల ఆప్రాంతమంతా దుర్గంధము తోనిండి ఉండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. స్థానిక ప్రజలు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వారు స్పందించి వేంటనే జే సీ బీ తో మురికి కాలువను శుభ్రం చేయించి,పరిసరాలను పరిశుభ్రం చేయించడం జరిగింది. స్థానిక ప్రజలు రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి కీ ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి గ్రామాన్ని పారిశుద్ధ్యరహిత గ్రామంగా తీర్చిదిద్దరమే తన ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కె రాంచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎండీ మైమూద్ మరియు మాజీ పాక్స్ డైరెక్ట్ కుంట రమేష్,నాయకులు గారే శ్రీనివాస్, చెగొండ ప్రశాంత్ గ్రామ పంచాయతీ సిబ్బంది కొండేటి రాజు తతితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ

### - కాంగ్రెస్ యువజన నాయకుడు బి.ఆర్ఎస్‌లో చేరిక



రాయపర్తి డిసెంబర్ 28 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చందు శేఖర్ ఆదివారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాయపర్తి యువజన నాయకుడు చందు శేఖర్, ఆదివారం హైదరాబాద్ నంది హిల్స్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీమంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కండువా ధరించి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూయువ నాయకులు ముందుకు రావడంతో పార్టీకి బలము రాయపర్తిలో బీఆర్ఎస్ మరింత బలపడుతుంది అన్నారు. ఈ సందర్భంగా చందు శేఖర్ మాట్లాడుతూ రాయపర్తి ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ వేదిక మరింత ప్రభావవంతమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాను అని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నాంపల్లి, డిసెంబర్,28(ప్రజా జ్యోతి): మండలంలోని తుంగపాడ్ కు చెందిన బాతుక అంజయ్య శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ మండల సహాయ కార్యదర్శి నేతాల రాజు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి రఘునందన్, దూదిమెట్ల వెంకటయ్య, పాండు నేతల శ్రీశైలం, దూదీమెట్ల నరేష్ దూదిమెట్ల చంద్రయ్య.,గణేష్ నేతల అగ్గిరాజు నరేష్ ఆకలి బోయిన కుమార్, నేతల కుమార్, నవీన్, నేతల శంకర్, కురుమేటి మోహన్, పాలకూర నాగరాజు, ఆకనమోనీ శివ కొత్త గొల్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# షారాజిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిలుకు నాగరాజు






ఆలేరు డిసెంబర్ 28( ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నూతనంగా చిలుకు నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు ఆదివారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంద్ర భవనంలో వారికి నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు అందరితో కలిసిమెలిసి ఉండి పనిచేసి చూపిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, ఎస్సె సెల్ రాష్ట్ర నాయకులు మీలో వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, సర్పంచ్ కంతి మధు, ఉపసర్పంచ్ శ్రీధర్, నాయకులు సాగర్ రెడ్డి, దశరథ ,బాలరాజు, నరేందర్ రెడ్డి లోకేష్, సంపత్, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శర్బనాపురం సర్పంచ్ నర్సింలుకు సన్మానం



ఆలేరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి నూతనంగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మొగులగాని నర్సింలు ను వార్డు సభ్యులు కందుల వినోద గోవర్ధన్, సిరిగిరీ నవీన్ లను ఆదివారం బిఆర్ఎస్వీ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షుడు ఏదు సాయికుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి, కన్నె నరేష్, బోడ విజయ్, నాగరాజు, మల్లేష్ ,మహేందర్, చింటూ, నాని ,అరుణ్, ఉపేందర్, సన్నీ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నిడమానూరు , డిసెంబర్ 28(ప్రజాజ్యోతి): భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిడమానూరు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండాను నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ,మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రజాప్రభత్వాన్ని విజయవంతంగా నడుపుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు సర్పంచ్ శేషరాజు సంధ్యశ్రీనివాస్, వునం చిన్నవీరయ్య, నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, ముంగి శివమారయ్య, రాణిరమేష్ ,పట్టణ పార్టీ అధ్యక్షుడు సతీష్,మేరెడ్డి వెంకట్ రమణ, చర్క శ్రీను,లక్ష్మీనారాయణ, మేరుగు మధు, ఆలంపల్లి కృష్ణ, పరమేష్ యాదవ్, లింగయ్య, మెరుగు శ్రీను, రాజు, శంకర్ ,వీరేశం,కావున సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మాజీ జెడ్పీటీసి లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు, మండల నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై 'గడప గడపకు జననేత్రి'కార్యక్రమం



మునగాల, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి): మునగాల గ్రామంలోని 14 వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు గడప గడపకు జననేత్రి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ నేడు ప్రారంభించనున్నారు. ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం వార్డు మెంబర్లతో కలిసి గ్రామంలోని 14 వార్డులను సందర్శించి, స్థానిక ప్రజల నుండి సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒకవైపు పెంచి పోషిస్తుర్రు.. మరోవైపు తుంచేస్తామంటుర్రు..!





- అర్హత లేని వైద్యుల పై ఎంబిబిఎస్‌ల భిన్న వైఖరి
- అంతిమంగా సామాన్యుల జేబుకు తప్పని చిల్లు

మిర్యాలగూడ, డిసెంబర్ 28,( ప్రజాజ్యోతి ): ఆరేళ్లు కష్టపడి చదివి.. పట్టా పుచ్చుకుని రోగులకు వైద్యం చేస్తారు డాక్టర్లు..చేతికింది సహాయంగా ఉంటారని ఎలాంటి విద్యార్హతలు లేని వారిని చేరదీసి సూదివేయడం... సెలైన్ బాటిల్ పెట్టడం నేర్పిస్తారు.. అంతే అదే పెద్ద డిగ్రీ లా భావించిన ఆ అసిస్టెంట్ కాస్తా డాక్టర్ కు హ్యాండిచ్చి గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ గా అవతారమెత్తి దర్జా గా ఆసుపత్రు లు ఓపెన్ చేసి వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలను.. జేబులను గుల్ల చేస్తున్నారు అన్నది జగమెరిగిన సత్యం.. తమ ఆసుపత్రులు బాగా నడవడానికి అలాంటి గ్రామీణ వైద్యులను కొందరు ఎంబిబిఎస్ లు కమిషన్ ఇచ్చి పెంచి పోషిస్తున్నారన్నది బహిరంగ రహస్యమే.. దీంతో కొందరు ఆర్ఎంపీలు ఏకంగా తమ ఆసుపత్రిలో పడకలు, ల్యాబ్ లు, మెడికల్ షాపు లు ఏర్పాటు చేసి ఎంబీబీఎస్ ల రాబడికే గండి కొడుతున్నారని డాక్టర్ లు లబోదిబో మంటున్నారు. దీంతో ఏకులా వచ్చి మేకులా మారిన గ్రామీణ వైద్యుల సంగతి చూస్తామంటూ ఐఎంఏ ఆధ్వర్యంలో కొందరు ఎంబిబిఎస్ లు గట్టిగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ భిన్నమైన ఎంబిబిఎస్ లవైఖరి తో అది సాధ్యమా..!అని సామాన్య ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా అంతిమంగా రోగి ప్రాణాలకు.. జేబులకు చిల్లు తప్పడం లేదని సామాన్యులు సణుగుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ నియోజకవర్గం మెడికల్ మాఫియా కబంధహస్తాల్లో నలిగిపోతున్నదనే అభిప్రాయం మెజార్టీ ప్రజల్లో వ్యక్తంఅవుతుంది. మొన్నటి వరకు గ్రామీణ ప్రాంతాలకు పరిమితమైన ఆర్ఎంపీలు, మెడికల్ అసిస్టెంట్లు ఎలాంటి అర్హత లేకపోయినా ఎక్కడో హైదరాబాదులో ఉండే పట్టా పొందిన ఎంబిబిఎస్ డాక్టర్ల పేరిట అనుమతులతో దర్జాగా ఆసుపత్రులు ఓపెన్ చేసి.. ఆధునిక టెక్నాలజీ, అధినాతన సౌకర్యాలు అంటూ ఊదరగొడుతూ ఏ చిన్న రోగం వచ్చినా పరీక్షల పేరుతో రోగులను కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ వేలల్లో,లక్షల్లో దండుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.వీరి దెబ్బకు దిమ్మతిరిగిన అర్హత పొందిన వైద్యుల ఆసుపత్రులు వెలవెల పోవటంతో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు మొరపెట్టుకోవటంతో ఇటీవల పట్టణంలో దాడులు నిర్వహించి ఏకకాలంలో ఎనిమిది ఆసుపత్రులలో అక్రమాలను గుర్తించారు. అదే ఊపుతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మిర్యాలగూడ సంఘం తరఫున ఎం బి బి ఎస్ లు అర్హత లేని వైద్యులు, ఆర్ ఎం పి ల పై పోరు చేస్తామంటూ గళమెత్తారు. మరోవైపు మాత్రం నిత్యం మిర్యాలగూడలో కొన్ని ఆస్పత్రులకు ఆర్ఎంపీలు వందల సంఖ్యలో రోగులను పట్టుకొస్తు తమ కమిషన్ తాము పట్టుకు పోతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎంఐ ప్రకటించినట్లు అర్హత లేని వైద్యం కట్టడి చేయడం ఎలాసాధ్యపడుతుందనేది ప్రజల్లో అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలిపోతుంది. స్థానికంగా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ఉన్నప్పటికీ ఒక్కసారి కూడా ఇక్కడ తనిఖీ చేసిన దాఖలాలు లేవని, నెలవారీ ముడుపు లతో సరిపెడుతున్నారనే ఆరోపణలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇది నిజమే అన్నట్లుగా మెడికల్ కౌన్సిల్ ఆకస్మిక తనిఖీలతో అక్రమ యవ్వారం బయటపడినట్లయ్యింది. మరి కొన్నిచోట్ల గ్రామీణ వైద్యులు ఏకంగా లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేస్తూ సామాన్యుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఐఎంఐ, ఎంబిబిఎస్ డాక్టర్లు ముందుగా తమ వైఖరి మార్చుకోవాలని గ్రామీణ వైద్యులపై స్పష్టమైన వైఖరి తెలపాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తో పాటు,సంబంధిత శాఖ అధికారులు తరచుగా తనిఖీలు చేసి మెడికల్ మాఫియా అక్రమ వ్యవహారాలను కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుపేదలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్

- నాంపల్లిలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నిరసన, ర్యాలీ - నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి





నాంపల్లి, డిసెంబర్,28(ప్రజా జ్యోతి): దేశంలో బడుగు బలహీన వర్గాలు,నిరుపేదలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సంఘటితం చేసి దశాబ్దాల కాలంగా బ్రిటిష్ వారి పాలన నుండి భారత దేశ ప్రజలకు విముక్తి కలిగించదానికి స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం కాలం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఎన్నో కీలక సంస్కరణలకు కాంగ్రెస్ పార్టీ మైలురాయిగా నిలిచి, బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు అండగా నిలబడిందని ఆయన అన్నారు. నిరుపేదలకు రోజువారి పనిని కల్పిస్తూ వారి జీవన విధానంలో ఉపాధి అవకాశాలను కల్పించడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాదేనని, నిరుపేదలకు అవసరమైన ఉపాధి హామీ పథకాన్ని పక్కదారి పట్టించడానికి, భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి కీలక భూమిక పోషించిన, మహాత్మాగాంధీ పేరును జాతీయ ఉపాధి హామీ పథకం నుండి తొలగించడానికి బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో కలిసి నాంపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పైన ఉందనీ, ప్రతి ఒక్కరం నిబ్బంధనతో పనిచేయాలని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాల గురించి కొనియాడుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతిరెడ్డి, పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతాల కొండల్, వివిధ గ్రామాల సర్పంచులు ఎరెడ్ల నారాయణ రెడ్డి, మల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కలకొండ దుర్గయ్య, నేనావత్ చందు, రాజేందర్, ముమ్మడి కృష్ణారెడ్డి, వెంకన్న, పర్వతాలు, ఏసు, గోవర్ధన్,బొమ్ము సంతోష చంద్రశేఖర్, జంపాల లక్ష్మీ సైదులు, మాజీ సర్పంచులు అంగిరేకుల పాండు, దామెర యాదగిరి, పట్టణ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి విష్ణుమూర్తి, బుషిపాక సంజీవ, ఈద శేఖర్, మాల్ మార్కెట్ కమిటీ మెంబర్ పూల యాదగిరి,కోరే కిషన్, గాదెపాక నాగరాజు, మహిళా నాయకులు బిరుదోజు యాదమ్మ, ఎస్కే అత్రాభిచాంద్, వల్లీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై ప్రవీణ్ కుమార్



మునగాల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

## ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మధుసూదన్

ఆలేరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొలనుపాక గ్రామానికి చెందిన నాగబండి మధుసూదన్, ఉపాధ్యక్షులుగా జిల్లా శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అయిత వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా నీల రామన్న, కోశాధికారిగా కస్తూరి వెంకటేశ్వర్లు, సలహాదారులుగా పసుపు వీరేశం, సముద్రాల సత్యం, గంగిశెట్టి వీరేశం, నాగబండి జగదీశ్వర్, చోల్లేటి ప్రకాశం తోపాటు కార్యవర్గ సభ్యులగా నీల చంద్రశేఖర్, తోట శివ, దిడిగం అంజయ్యలను ఎన్నుకున్నారు.



## అంతర్జాతీయ యోగ పోటీల్లో గౌస్కొండ చిన్నారుల ప్రతిభ





భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) ఇటీవల ఢిల్లీలో యూ.వై.ఎస్.ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ అంతర్జాతీయ యోగ పోటీల్లో భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్కొండ గ్రామానికి చెందిన చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఢిల్లీలోని దీన్ దయాళ్ ఆడిటోరియం ఆవరణలో జరిగిన ఈ పోటీల్లో బాలికల విభాగంలో గౌస్కొండ గ్రామ ఉప సర్పంచ్ వాకిటి బాల్ రెడ్డి, గీత దంపతుల కుమార్తె వాకిటి ఆరాధ్య రెడ్డి అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానం సాధించింది.అలాగే బాలుర విభాగంలో జంగారెడ్డి లక్ష్మి దంపతుల కుమారుడు రిషివర్ధన్ రెడ్డి చక్కటి యోగ ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. వీరి యోగ ప్రదర్శనలు న్యాయనిర్ణేతలతో పాటు హాజరైనవారందరి ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలు మరింత ఉన్నత స్థాయిలో ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు. యోగ గురువు నరేష్ చిన్నారులను అభినందిస్తూ, ఇలాంటి పోటీల్లో నిరంతరం పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. యోగ పోటీల్లో పాల్గొన్న యోగ సాధకులు, స్థానికులు ఆరాధ్య రెడ్డి మరియు రిషివర్ధన్ రెడ్డిలను హృదయపూర్వకంగా అభినందించారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో 141 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ధర్పల్లి :డిసెంబర్/28 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి లో గల శివాజీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండాను ఎగరేసి పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘ పోరాటంలో ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొని ఇక లేదు కాంగ్రెస్ పార్టీ అన్న క్షణంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు నాయకులు కార్యకర్తలు ఎందరు మారిన కాంగ్రెస్ పార్టీ ఉ ంటుందని అలాగే ఆటుపోటుని ఎదుర్కొని దేశంలో అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధర్పల్లి గ్రామ సర్పంచ్ జెసిబి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెసిబి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, పుప్పాల సుభాష్, హొనాజీపేట్ సొసైటీ చైర్మన్ జనార్ధన్, సురేందర్ గౌడ్, అబ్దుల్ హమీద్, సురేష్, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం నుండి
## మహాత్మా గాంధీ పేరు మార్పు చేయొద్దు
– ధర్పల్లి సర్పంచ్ జెసిబి శ్రీనివాస్



**ధర్పల్లి :డిసెంబర్ /28 (ప్రజా జ్యోతి)** మాహత్మ గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్పల్లి సర్పంచ్ జెసిబి శ్రీనివాస్ మాట్లాడుతూ..2001 కరోనా టైంలో ప్రజలకు ఉ పాధి కొరకు ఈ స్కీంను అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టడం జరిగింది అప్పటినుంచి పేదవారిని ఆదుకుంటూ పని లేని వారికి పని కల్పిస్తూ ఉపాధి కల్పించింది అలాంటి పథకం నుండి మహాత్మా గాంధీ పేరును మార్చి ఏం చేయాలనుకుంటున్నారు బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నారూ ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ జెసిబి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, సొసైటీ మాజీ చైర్మన్ లు చిన్నారెడ్డి, జనార్ధన్ రెడ్డి,అబ్దుల్ హమీద్, పుప్పల సుభాష్, సురేందర్ గౌడ్, పోతరాజు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో 141 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ధర్పల్లి :డిసెంబర్/28 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి లో గల శివాజీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండాను ఎగరేసి పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘ పోరాటంలో ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొని ఇక లేదు కాంగ్రెస్ పార్టీ అన్న క్షణంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు నాయకులు కార్యకర్తలు ఎందరు మారిన కాంగ్రెస్ పార్టీ ఉ ంటుందని అలాగే ఆటుపోటుని ఎదుర్కొని దేశంలో అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధర్పల్లి గ్రామ సర్పంచ్ జెసిబి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెసిబి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, పుప్పాల సుభాష్, హొనాజీపేట్ సొసైటీ చైర్మన్ జనార్ధన్, సురేందర్ గౌడ్, అబ్దుల్ హమీద్, సురేష్, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

### టార్గెట్‌కు మించి లోన్లు
## మంజూరు చేసిన ఇందల్వాయి యూనియన్ బ్యాంక్



**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ టార్గెట్ నుంచి మంజూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో గత నెల 11. 1. 2025 నాటికి నిర్దేశించిన టార్గెట్ 3 కోట్ల రూపాయలు కాగా ఆ టార్గెట్ ను మించి లోన్ మంజూరు చేసిన. బ్యాంక్ మేనేజర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ప్రత్యేకంగా మహిళా సంఘాల బుక్ కీపర్. సి ఏ లు కీలక పాత్ర పోషించి లోన్ ప్రక్రియ సజీవుగా పూర్తి చేయడంతో టార్గెట్ నుంచి సాధించగలిగినట్టు బ్యాంక్ వర్గాలు తెలిపాయి ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సబ్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మహిళా సంఘాల బుక్కీ పండ్లుకీలక పాత్ర పోషించి లోన్ ప్రక్రియ సజీవుగా పూర్తి చేయడంతో టార్గెట్ నుంచి సాధించగలిగినట్టు బ్యాంక్ వర్గాలు తెలిపాయి ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సబ్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మహిళా సంఘాల బుక్ కీపర్ లకు సీఐలకు సీసీలకు ఏపీఎంకు అభినందనలు తెలియజేశారు. బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ మహిళా సంఘాల సహకారం వల్లే గ్రామీణ ప్రాంతంలో ఆర్థిక అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను నిరంతరం అందిస్తూ లబ్ధిదారులకు చేరవలసిన సౌకర్యాలు మరింత మరి ఎక్కువగా చేయాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల బుక్ కీపర్ లకు సీ ఏ ఏలకు కృతజ్ఞతలు తెలిపారు ఎల్లవేళలా యూనియన్ బ్యాంక్ సేవలను ప్రజలకు అందించే విధంగా తమ వంతు సహకారం కొనసాగించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం సునీత సిసి ఉదయ్ ఫీల్డ్ ఆఫీసర్ అసిస్టెంట్ ఆఫీసర్ బ్యాంక్ మేనేజర్ సిఏలు కవిత మమత మౌనిక లావణ్య రాధిక ఇతర సిఏలు పాల్గొన్నారు

### మోర్తాడ్లో ఘనంగా
## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మోర్తాడ్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ విగ్రహం దగ్గర కేంద్రప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ను పేరు మారుస్తామని చెప్పడం సరికాదుఅని మీరు కొత్త పథకాలు ప్రవేశపెట్టి పేరు పెట్టుకోండి గాని ఉన్న పథకాల పేరు మారిస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్ మాజీ గోపి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్ గాండ్లపేట గ్రామ అధ్యక్షుడు సాయిరాం కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడి పెద్ద గంగారం చిన్న గంగారం సుదన్ చిట్టి నరేష్ కొమురశ్రీధర్ పెండెం శ్రీనివాస్ బాబు ఏలాల మోహన్ ముస్కు రమేష్ రాజ కళ్యాణ్ నాగభూషణం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మోర్తాడ్ మండల సర్పంచ్‌ల
## పోరం అధ్యక్షుడిగా గడ్డం అనిల్ కుమార్

**మోర్తాడ్ డిసెంబర్28(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం మండల సర్పంచుల ఫోరంను ఏకాగ్రంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా గడ్డం అనిల్ కుమార్ దొన్కల్ ఉపాధ్యక్షులుగా కలిగిరి రాధా రవి పాలెం ప్రధాన కార్యదర్శిగా కన్నాల మానస లక్ష్మణ్ ధర్మోరా కోశాధికారిగా ధని సుభాష్ చంద్ర గాండ్ల పెట్ కార్యవర్గ సభ్యులుగా వనజ నర్సా గౌడ్ ముత్యాల భాజమ్మ రాములుపెగడ విజయ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## 2026 క్రొత్త సంవత్సరంలో నైనావిద్యుత్ ఆర్టిజన్ జీవితాలు మారేనా..?



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 28** బీబీపేట మండల కేంద్రంలో విద్యుత్ ఆర్టిజెన్ నాయకులు నాంపల్లి మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలోనైనా విద్యుత్ ఆర్టిజన్ ల జీవితాలు మారుతాయి అని కామారెడ్డి జిల్లా ఆర్టిజన్లు అటు ప్రభుత్వం వైపు, ఇటు యాజమాన్యం వైపు, ఆశగా ఎదురు చూస్తున్నామని సీనియర్ ఆర్టిజన్ జిల్లా నాయకులు, ఎం నాంపల్లి.ప్రభుత్వం పట్ల ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను మోసం చేసిందని, తమను పర్మినెంట్ చేసిందని అబద్ధపు మాటలతో కాలయాపన చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 20వేల ఆర్టిజన్ కుటుంబాలు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి 24 గంటల సరఫరాకు నిరంతరం ఆర్టిజన్ కార్మికుల కృషి చేస్తున్నారని, ఇదే క్రమంలో చాలీచాలని వేతనాలతో, గత 20,,25 సంవత్సరాల నుండి వెట్టిచాకిరికి గురయ్యారని తన నిస్సహాయతను వ్యక్తపరిచారు. విద్యుత్ సంస్థలో సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఏపీఎస్పీ రూల్స్ వర్తింపజేయాలని, ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షాన నిలబడుతుందని వారన్నారు. ఒకే సంస్థలో ఒకే రోల్ ను ప్రవేశపెట్టాలని బ్రిటిష్ కాలం నాటి రూల్స్ ను విద్యుత్ ఆర్టిజన్ కార్మికులపై అమలు పరుస్తూ వారి యొక్క జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తాము సంస్థను నమ్ముకుని నిస్వార్థంగా నిబద్ధతతో సంస్థ అభివృద్ధికి తమ శక్తిని వయస్సును ధారపోశామని, వీటన్నింటినీ ప్రభుత్వం గుర్తించాలని వారన్నారు. నేడు 20వేల ఆర్టిజన్ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలతో భార్యా పిల్లలను పోషించలేని దీనస్థితిలో ఉన్నారని, సమాజానికి వెలుగునిచ్చే కార్మికుని జీవితం అంధకారంలోకి నెట్టబడిందని వారు కన్నీరు మున్నీరయ్యారు. అటు చావలేక బతకలేక కుటుంబ పోషణ భారమై మానసిక వేదనతో బ్రతుకులు వెలదీస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, ఈ యొక్క కొత్త సంవత్సరంలోనైనా, విద్యుత్ ఆర్టిజన్ బతుకులలో వెలుగులు నింపాలని, ఏపీ ఎస్పీ రూల్స్ కల్పించి, 20వేల పైచిలుకు కుటుంబాలను ఆదుకొని వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. 20 వేల పైచిలుకు ఆర్టిజన్ కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటాయని అన్నారు.

### బీజేపీ ప్రజా ప్రతినిధులను
## సన్మానించిన ఎంపీ అరవింద్



**ధర్పల్లి: డిసెంబర్/ 28 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల బిజెపి సర్పంచులు, ఉప సర్పంచిలను , వార్డ్ మెంబర్లు గా గెలిచిన బిజెపి నాయకులను ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో, ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా వ్యాప్తంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఉప సర్పంచ్లను వార్డు నెంబర్లను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు అధ్యక్షుడు గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ధర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మైపాల్ యాదవ్, జిల్లా నాయకులు నక్క రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజి సెతు సింది నిరడి సంఘం
### అధ్యక్షులుగా ఆర్గుల్ సురేష్ మేకల




**ఆర్మూర్, డిసెంబర్28(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మాజీ సెతు సింది సంఘ సర్వ సభ్య సమావేశం సంఘం భవనం లో ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించరు. ఇ ఎన్నికల్లో సంఘ ముఖ్య సలహాదారిగా గంట సదానందం,అధ్యక్షులు గా ఆర్గుల్ సురేష్, ఉపాధ్యక్షులు గా రాజన్న, ప్రధాన కార్యదర్శి గా లింగన్న, ఉప కార్యదర్శులు గా సంజీవ్, బాబురావ్, కోశాధికారి గా సత్యం, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే 9 గురుని కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది ఇ సమావేశం లో మూడు నియోజకవర్గలా సభ్యులు పాల్గొన్నారు.

### ఇస్రోజీవాడి సర్పంచ్ అభ్యర్థులను
### సన్మానించిన గొల్లపల్లి యాదవ సంఘం వార్డు సభ్యులు



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నూతన సర్పంచ్ అభ్యర్థులను గొల్లపల్లి యాదవ నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి బాలమల్లు భూమయ్య మల్లేష్ బీరయ్య మల్లేష్ రాజమల్లు ప్రవీణ్ కొత్తరాజు గొల్లపల్లి వాట్సాప్ లో రెడ్డి మల్లేష్ కందూర్ సుమన్ కందూరి అనిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సదాశివనగర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ141వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద జెండా ఎగరవేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, సిడిసి చైర్మన్ ఇర్షాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మండల నాయకులు రూపేందర్ రెడ్డి, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు కవిన్, మండల యూత్ అధ్యక్షులు శ్యాంబాబు, నగర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్, గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఉ పసర్పంచ్లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బీజేపీలోకి సిరికొండ యువ నేతల చేరిక
– ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో అధికారికంగా చేరిన నాయకులు





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 28 (ప్రజా జ్యోతి)** సిరికొండ గ్రామానికి చెందిన యువకుడు బందెల ధర్మపురి, ఇందూరు వినయ్, హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన పోతుగంటి రాజేశ్వర్ (ఎక్స్ ఆర్మీ), మలావత్ విజయ్ లు ఆదివారం గౌరవనీయులు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు.దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంపై అపారమైన నమ్మకంతోనే బీజేపీలో చేరినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో అభివృద్ధి అంటే ఏమిటో స్పష్టంగా చూపిస్తున్న మోడీ పాలన యువతను ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తాను యువకుల తరఫున బలంగా చాటుతామని, సిరికొండ గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని నూతనంగా చేరిన నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిదురు గంగాధర్, ధర్పల్లి బాబురావు, కనగందుల గోపి, సూరి నీడ గోపి, బచ్చు మారుతి, కట్టాజి శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత బీజేపీ వైపు ఆకర్షితమవుతుండటం రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కానుందనే సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### ఈత చెట్లను నరుకుతున్న
## వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
– జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28. (ప్రజాజ్యోతి)** ఈత చెట్లను నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్ ఎక్సైజ్ అధికారులను కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో ఆయన ఎక్సైజ్ అధికారులకు గౌడ కులస్తుల సమస్యను విన్నవించారు. తెలంగాణ వంటి ప్రాంతాల్లో వ్యక్తులు భూమి కోసం, నిర్మాణాల కోసం ఈత, తాటి చెట్లను చట్టవిరుద్ధంగా నరికివేస్తున్నారు, దీనివల్ల గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోంది, దీనిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.

**సమస్యకు కారణాలు పరిణామాలు:**
అక్రమ నరికివేతలు: భూమి విలువ పెరగడంతో లే అవుట్లు వేయడం కోసం ఈత చెట్లు అడ్డం వస్తున్నాయని నరికివేస్తున్నారు. జీవనోపాధికి ముప్పు: తాటి, ఈత చెట్ల నుండి కల్లు గీసుకొని జీవించే గీత కార్మికుల ఉపాధి దెబ్బతింటోంది.ప్రభుత్వ స్పందన: చెట్లు నరికివేసే వారిపై ఎక్సైజ్ చట్టం కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి.కొన్ని సందర్భాల్లో: కొన్నిసార్లు రైతులు తమ పొలాల్లో చెట్లు అడ్డుగా ఉన్నాయని తొలగిస్తున్నారు, కానీ దీనిపై కూడా నిబంధనలు ఉన్నాయి. ముగింపు: భూమి కోసం అత్యాశతో కొందరు వ్యక్తులు, సంస్థలు ఈత చెట్లను నరికివేస్తుండగా, దీనిని నివారించడానికి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.



## నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

– మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు – జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
– అనుమతి లేకుండా న్యూ ఇయర్ వేడుకలు నిషేధం డీజేలు, టపాసులు పూర్తిగా నిషేధం,
– సీసీ కెమెరాల నిఘాలో న్యూ ఇయర్ వేడుకలు –చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు
– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28. (ప్రజాజ్యోతి)** జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ..కామారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం, నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఆధారంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలీస్ బృందాలు వాహనాల తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఫామ్ హౌస్‌లు, క్లబ్బులు, గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు భయాందోళన కలిగించే క్రాకర్స్, టపాసులు, అధిక శబ్దం కలిగిన డీజేలు, "ఆర్.కే స్టా" సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. శబ్ద కాలుష్యం వల్ల వృద్ధులు, అనారోగ్యంతో హార్ట్ సోక్ బాధపడేవారికి ప్రాణాపాయం కలగవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసుల ముఖ్య సూచనలు :బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించడం నిషేధం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం %-% డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం, మైనర్‌లకు మద్యం విక్రయించడం నేరం.త్రిబుల్ రైడింగ్ చేస్తే సైలెన్సర్ కూడా తొలగించడం జరుగుతుందని, వాహనాలు, శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలు సీజ్ చేయబడతాయని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులను లేదా డయల్ 100 కు సంప్రదించాలని అన్నారు. జిల్లా ప్రజలు పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలకు సహకరించి, చట్టాన్ని గౌరవిస్తూ నూతన సంవత్సరాన్ని సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మీ ఆనందం మీ కుటుంబానికి గర్వకారణంగా ఉ ండాలి గానీ, బాధకు కారణం కాకూడదని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్




**దౌల్తాబాద్, డిసెంబర్ 28: ( ప్రజా జ్యోతి )** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ సర్పంచ్ అయ్యగారి నర్సింలు. ఆదివారం మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బొల్లం నర్సింలు శనివారం రాత్రి మరణించగా విషయాన్నీ తెసలుసుకున్న మాజీ సర్పంచ్ అయ్యగారి నర్సింలు భాదిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థికసాయం అందజేశామన్నారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందే విధంగా చూసుకుంటానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ కమిటీ చంద్ర రెడ్డి, చిందం వేణు, చిందం అనిల్ , బొల్లం రాజేందర్, చామంతి సుధాకర్ ,చామంతి రాజయ్య, చామంతి గంగాధర్ ,పయ్యావుల నాగరాజు, అల్లిమల్లి ఆంజనేయులు, అల్లిమల్లి శ్రీకాంత్ ,చామంతి నవీన్ ,బొల్లం చిన్న సాయిలు, బొల్లం పెద్ద సాయిలు , బొల్లం రాజకుమార్ తోపాటు తదితరులు పరామర్శించారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్లకు ఘన సన్మానం



**నంగునూర్, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని పాలమాకులలోగ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఆదివారం నాడు సిద్దిపేట కేంద్రం శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లాలన్నారు దీంతోపాటు గ్రామంలోని యువతకు విద్యా ఉపాధి తో పాటు అన్ని రంగాలలో చూడాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓజాల్ ఉప సర్పంచ్ చంద్రం లతోపాటు వార్డు సభ్యులు గ్రామస్తులు వేణు చక్రవర్తి వేల్పుల ఐలయ్య. నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన చింతల కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ కి చెందిన యువత ఆదివారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ హరీష్ రావు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. బి ఆర్ఎస్ లో చేరిన వారిలో పయ్యావుల రాజయ్య, పయ్యావులకొమురయ్య, పయ్యావుల యాదగిరి, బైరి యాదగిరి, చింతల రాజు, జంపల్లి దేవరాజు, జక్కుల శివ,జిట్ట పరశురాములు,జిట్ట రాజు, బాకీ మల్లేశం, బంగారు కనకయ్య, జిట్ట కర్ణాకర్ బుట్టి ప్రభాకర్, నీల స్వామి, చిన్నోజి వేణు,చిన్నోజు నవీన్, ఏడే సందీప్, రేపాక శ్రీకాంత్, వరికోలు హరిప్రసాద్, మహమ్మద్ అన్వర్ పాషా, ఐరేని భరత్, సంపంగి ప్రశాంత్, రాగం లక్ష్మణ్, రాగం మహేష్, జిట్ట నవీన్ తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య భవన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు







**హుస్నాబాద్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):-** హుస్నాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం పట్టణ మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకట్, మాజీ వైస్ చైర్మన్ అయిలేని అనిత హాజరై విజేతలకు బహుమతులు అందచేశారు. మొదటి, ద్వితీయ, తృతీయ, 4వ బహుమతుల తోపాటు 4 కన్సోలేషన్ బహుమతులు పెద్ది సుకన్య- శ్రీనివాస్, బాలాజీ స్టీల్ హౌస్ హన్మకొండ వారి సహకారంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రజిత మాట్లాడుతూ మన సాంస్కృతి సంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు వేసిన రంగు రంగుల ముగ్గులు మన సంప్రదాయాల్ని తెలియచేయడం తోపాటు ప్రతి ఒక్కరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి రాజు, కోశాధికారి బబ్బుల రవీందర్, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు జిల్లా వనజ, అధ్యక్షురాలు గౌరిశెట్టి సునీత, ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి, కోశాధికారి గోగుల రాధిక, యువజన విభాగం అధ్యక్షులు కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ అమ్మాయిల స్త్రీల జోలికి వెళితే కఠిన చర్యలు

– సీఐ కంగ్టి వెంకటరెడ్డి




**కల్హేర్ 28.డిసంబర్ ప్రజా జ్యోతి..** కంగ్టి, సిర్గాపూర్, కల్హే ర్ మండల ప్రజలకు ముఖ్య గమనిక ఈ మధ్య యువత చిన్న పెద్ద తేడా లేకుండా మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళడం , మయ మాటలు చెప్పి వెంట పడటం తర్వాత తీసుకెళ్లడం చేస్తున్నారు, ఎవరైనా మైనర్ అమ్మాయి జోలికి వెళితే పోక్సో చట్టం కింద జీవితాంతం జైల్ లో ఉండలిసి వస్తుంది అని హెచ్చరించడం జరుగుతుంది,యువత ఇలాంటి జోలికి వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని కోరుతున్నాం. మైనర్లు పై తల్లితండ్రులు శ్రద్ధ పెట్టాలి,జరిగినా తర్వాత బాధపడడం కన్నా ముందే గ్రహించి దూరంగా ఉంచడం సమాజనికి మంచిది అని సీ ఐ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీ

– వెంకట్రావుపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొగుట, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):** ఎన్నో ఏళ్లుగా స్వరాష్ట్రం కోసం ఎదురు చూసిన తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందని తొగుట మండలం వెంకటరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వోలపు సత్యనారాయణ తెలిపారు. తొగుట మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతర వారు మాట్లాడుతూ, బ్రిటిషర్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటం భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని, కనీస వసతులు కూడా లేని పరిస్థితి లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి వల్ల దేశంలో గుణాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. ఐఐటీ, ఎయిమ్స్ వంటి విద్యాసంస్థల స్థాపన, జలాశయాల నిర్మాణం, హరిత విప్లవం, భూపరిమితి చట్టం, ఐటీ విప్లవం, ఆర్థిక సంస్కరణలు, ఉపాధిహామీ పథకం మొదలైన కార్యక్రమాలతో భారతదేశ దశ దిశలను మార్చి ప్రజలకు సంక్షేమాన్ని అందించి, దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయగా, మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గడిల పరిపాలన తెచ్చిందని, ప్రజల ఆశీర్వాదం తో పది సంవత్సరాల తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంతో మళ్ళీ తెలంగాణలో ప్రజా పాలన వచ్చి, రైతులకు,రుణమాపి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, సన్నబియ్యం, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతంతో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

– క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి – డిసిసి అధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి




**కొండపాక, డిసెంబరు 28( ప్రజా జ్యోతి ):-** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీటిని ప్రజలకు చేరువయ్యేలా చూడడంతో పాటు ప్రభుత్వం అమలు చేసే పనులన్నింటినీ ప్రతి ఒక్కరికి వివరించాలని డిసిసి అధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి పిలుపునిచ్చారు. కొండపాకలో సీనియర్ నాయకుడు బైరు ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన సర్పంచులు వార్డు సభ్యుల సన్మానం తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం కొండపాకలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందచేస్తుందన్న విషయాన్ని ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. ఇతర పార్టీ నాయకుల విమర్శలను ఎక్కడికి అక్కడ తిప్పి కొట్టాలని సూచించారు. కొండపాక కుకునూరు పల్లి మండలాల్లో పార్టీని మరింత బలం పెంచి నియోజకవర్గం మొత్తం జడ్పిటిసి స్థానాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో సర్పంచ్ ఎన్నికలు నిరూపించామని సుమారు 100 సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందని ఈ విషయంలో అధిష్టానం గజ్వేల్ నియోజకవర్గం బలంగా ఉ ందనే విషయాన్ని గుర్తించిందని పేర్కొన్నారు. నర్సారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఏ చిన్న పని అయినా ముందుండి కార్యకర్తలు పరిష్కరించేలా పనిచేయాలన్నారు. కొన్ని గ్రామాల్లో మన పార్టీకి చెందిన నాయకులు ఓడిపోయారని ఎందుకు ఓడిపోయామని విషయాన్ని చర్చించుకోవాలని ఓడిపోయామని బాధలో ఉండకుండా మరింత కష్టపడి పని చేస్తూ ప్రజల్లో పేరు తెచ్చుకొని వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేలా పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అలాంటి వారిని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికీ గుర్తిస్తాడని పేర్కొన్నాడు. వచ్చే జెడ్పిటిసి ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా పరిషత్ ను కైవాసం చేసుకోవడంతో పాటు గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి జిల్లా పరిషత్ చైర్మన్ అవుతాడని ఆయన అన్నారు. డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు ఎక్కడికక్కడ చర్చించుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచులను సత్కరించారు. డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి ని ప్రణీత్ రెడ్డి తదితరులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రతాపరెడ్డి, రామకృష్ణారెడ్డి, దుర్గారెడ్డి, మల్లారెడ్డి , కనక రాములు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగారావు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పంచాయతీ సర్పంచ్ లు వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

– రానున్న ఎన్నికల్లో స్థానాలు సాధించి ఎంపీపీ పీఠం కైవసం చేసుకోవాలి
– మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ పిలుపు – ఘనంగా కాంగ్రెస్ వేడుకలు




**కొల్చారం( ప్రజాజ్యోతి) డిసెంబర్ 28 :** అంగ్లేయులనుండి స్వాతంత్ర్య సముపార్జన నుండి సమున్నత భారతావని వరకు భిన్నత్వంలో ఏకత్వం నుండి భారతావని ఐక్యత వరకు నా దేశ రూపురేఖలు తీర్చిదిద్ది ప్రతి భారతీయుడి గుండెల్లో నిలిచింది కాంగ్రెస్ పార్టీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం కొల్చారం బస్టాండ్ వద్ద స్థానిక సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఆధ్వర్యంలో పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం స్విట్లు పంపిణిచేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో బడుగు బలహీన వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు ఐఖమత్యంతో నడుచుకుంటూ రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో అత్యధిక స్థానాలు సాధించి ఎంపీపీ పీఠం కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి,ఆశన్న గారి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ తుడుం రామకృష్ణ, నాయకులు మురళి దర్ పంతులు,ప్రశాంత్, యాదగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్రమ్, పయాజ్ పాషా, ఆంజనేయులు, లక్ష్మి నర్సిములు కుమార్ గౌడ్, సాలే లక్ష్మయ్య, వల్లే ఎసమ్మ,చాకలి భాగేష్, ప్రవీణ్, గట్టయ్య, నవీన్, బాణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం సిఎంతోనే సాధ్యం

– సర్పంచ్, గౌడ సంఘం మండల అధ్యక్షులువెంకట్ గౌడ్ (గజినీ)
– అప్పాజీపల్లిలో ఘనంగా కాంగ్రెస్ వేడుకలు



**కొల్చారం( ప్రజాజ్యోతి) డిసెంబర్ 28 :** బడుగు బలహీన వర్గాలకు న్యాయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే ప్రజా పాలనలో సాధ్యమవుతుందని అప్పాజీపల్లి సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) స్పష్టం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అప్పాజీ పల్లి బస్టాండ్ వద్ద స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం స్విట్లు పంపిణిచేశారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ ( గజినీ) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో బడుగు బలహీన వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన లో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిపేదలకు ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, గ్యాస్ వంటి వి అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మరిన్ని పతకాలు అందించే సత్తా ఉందని పేర్కొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు పహాడ్ పాషా, ఉప సర్పంచ్ చలం నర్సిములు, రామాంజం,కాదూరి కిషన్, సురేష్, బాగేష్, పాండు, శంకర్, వీరేశం,రఘుపతి గౌడ్,అంజం,నాగరాజు గౌడ్,రమేష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



## 108 సిబ్బంది చాకచక్యం



**కొండపాక, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):-** కొండపాక వడ్డెర కాలనీకి చెందిన లక్ష్మి (25)కు శుక్రవారం పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108కు సమాచారం ఇచ్చారు. వెంటనే వచ్చిన 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ గర్భిణీ పరిస్థితిని గమనించి, డాక్టర్ శ్రీకాంత్ సూచనలతో ఇంట్లోనే సుఖప్రసవం చేయించారు. తల్లి, పాప ఆరోగ్యంగా ఉండగా, తదుపరి చికిత్స కోసం సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## గ్రామ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న యువ నేత యువ సర్పంచ్ కోడి గంగారం




**కల్హేర్. 28.డిసెంబర్. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లా లోని మండలం కల్హే ర్ లోని హరిజనవాడలో త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని తెలియజేయగానే వెంటనే తాను స్వయంగా దగ్గర ఉండి మోటార్ను బిగించి హరిజనవాడ కు నీటి సరఫరాను అందజేయడము జరిగింది వార్డ్ మెంబర్ మాదాసు చంద్రకళ కార్యకర్తలు పాల్గొనడము జరిగింది

## ఘనంగా జంపన విద్యావతి ప్రతాప్ జన్మదిన వేడుకలు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి ప్రతాప్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించిన విద్యావతి ప్రతాప్, కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. మహిళా కార్మికుల సేవలను అభినందిస్తూ, వారి సంక్షేమానికి ఎప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని విద్యావతి ప్రతాప్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్
- 141 ఏండ్ల చరిత్ర గలది కాంగ్రెస్ పార్టీ
- డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్





**తాండూరు డిసెంబర్ 28 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తాండూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అభిబ్ లారా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అనేక పేద ప్రజల సంక్షేమానికి ప్రవేశ పెట్టిన పథకాలతో పాటు జాతీయ ఉపాధి హామీని కల్పించడం కోసం ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బీజేపీ సర్కార్ మార్చే కుట్ర చేయడం బాధాకరమన్నారు. వెంటనే బిజెపి సర్కారు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పేరును మార్చకూడదని చెప్పారు. అనంతరం స్థానిక బస్ స్టేషన్ వద్ద రోడ్డుపై నిరసన తెలిపి బిజెపి సర్కార్ పై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, సర్దార్ ఖాన్, అబ్దుల్ రావుఫ్, లొంక నర్సింలు, సర్పంచులు వడ్డె చెన్నప్ప, హెచ్ రామ్ రెడ్డి, శరన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ తాండూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, లాల్ రెడ్డి, నీరజ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరును మార్చవొద్దు

- నిరసన తెలిపిన దోమ మండల కాంగ్రెస్ నాయకులు
- దోమ మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దోమ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు..అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చొద్దని కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా తెలంగాణ ఏఐసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపు మేరకు దోమ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మండల కాంగ్రెస్ నాయకులు నిరసనలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరు లేకుండా ఎంజిఎన్ఆర్ఈజిఏ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు సిద్దమవడంతో గాంధి చిత్ర పటాలతో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...పేద మధ్యతరగతి వారికి అన్నము పెట్టె పథకాన్ని రద్దు చేసే ఆలోచన ను,బడ్జెట్ లో నిధుల కోత,పేరు మార్పును తక్షణమే విరమింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, బాస్పల్లి సర్పంచ్ అనంతయ్య,శివారెడ్డి పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,యాదవ రెడ్డి,శాంతు కుమార్,బ్యాటరీ శ్రీనివాస్ దోమ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన నూతనంగా ఏర్పడిన సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరశైవ సమాజం అధ్యక్షుడిగా గాజుల బస్వరాజ్

- కరన్ కోట్ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం



**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని వీరశైవ సమాజం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గాజుల బస్వరాజ్, ఉపాధ్యక్షుడిగా ఆవుటి శివకుమార్, సెక్రటరీగా శంషాబాద్ శేఖర్,జాయింట్ సెక్రటరీగా చిప్ప రాజు, కోశాధికారులుగా కన్న మహేశ్వర్ రెడ్డి,జంగం సంతోష్ కుమార్ లను ఎన్నుకున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 11న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తాండూరు మండలం కరన్ కోట్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మైల్వార్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గా తుపాకుల బస్సప్ప ల ను స్థానిక ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అభినందించిన వీర శైవ సమాజం నూతన కమిటీతో పాటు సభ్యుల సమక్షంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ను శాలువా పూలములతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోకి అడిగిడుతున్న శుభకరంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం నూతన అధ్యాయంతో సమాజం అభివృద్ధి కోసం కృషి చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం, పలువురు సమాజం సభ్యులు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు ఉన్నారు.

## మంత్రి చేతులమీదుగా బిట్సా గ్లోబల్ మీట్-26 పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థుల అంతర్జాతీయ సమ్మేళనం బీజీఎం-2026 పోస్టర్‌ను(బిట్సా గ్లోబల్ మీట్-2026) ఆదివారం తెలంగాణ ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు చేతుల మీదుగా విడుదల చేసినట్లు బీజీఎం-26 చైర్‌పర్సన్ అనిత సాకురు, సీఈఓ మయూర్ పట్నాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జనవరి 9 నుండి 11 వరకు హైదరాబాద్‌లో జరగనున్న బీజీఎం-26లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు సహా వెయ్యి మందికి పైగా గ్లోబల్ లీడర్లు పాల్గొంటారని చెప్పారు. మూడేళ్లకోసారి జరిగే ఈ ప్రతిష్టాత్మక సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని తెలిపారు. జనవరి 10న మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. ముఖ్య వక్తగా బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఛాన్సలర్ కుమార్ మంగళం బిర్లా, ప్రత్యేక ఆహ్వానితుడిగా యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమితాబ్ చౌదరి హాజరవుతారని వారు తెలిపారు.

## నూతన సర్పంచ్‌ల రాకతో పల్లెల్లో నూతనోత్సాహం

- ఒకోక్కటిగా తీరుతున్న సమస్యలు
- పలు గ్రామాలలో అభివృద్ధి పనులు మొదలు పెట్టిన నూతన సర్పంచులు





**కోటపల్లి డిసెంబర్ 27(ప్రజా జ్యోతి) :** ఇన్నాళ్లు సమస్యల వలయంలో ఉన్న గ్రామాలు ఇటీవల నూతనంగా నియమితులైన సర్పంచ్‌లు తమ అవిధులను నిర్వర్తించడం ప్రారంభించారు. కోటపల్లి మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలలో ఎన్నడు ఎత్తని చెత్తను ప్రమాణస్వీకారం ప్రారంభమైన నాటి నుండి తమ పనులు తాము కొనసాగిస్తున్న సందర్భంగా జిన్నారం గ్రామంలో సర్పంచ్ హుస్సేన్ ఆధ్వర్యంలో వీధి వీధిన పరిశుభ్రతను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రాత్రి సమయంలో వీధుల్లో చీకటిని కమ్మే కాలనీ లేకుండా చూడాలని గ్రామం మొత్తానికి లైట్స్ ఏర్పాటు చేశారు. పక్కనే ఉన్న రాంపూర్ గ్రామంలో సైతం సర్పంచ్ డాకా నీలమ్మ మహేశ్వర్ రెడ్డి లు కూడా రాంపూర్ గ్రామాన్ని అందచందంగా తీర్చి దిద్దడంలో తమ వంతు కృషి చేస్తూ ఇతర గ్రామస్థులను ఆకర్ష పరిచే లైట్స్ ను తమ గ్రామంలో వెలిగింపజేశారు.మిగిలిన గ్రామాలు కూడా మెలమెల్లగా తమ అభివృధి పనులను ప్రారంభిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రెండేల నిరీక్షణ అనంతరం గ్రామానికి ఒక నాయకుడు రావడం సమస్యలను దూరం చేయడం ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీకి జిహెచ్ఎంసి ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

- మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** అధికార కాంగ్రెస్ పార్టీకి జిహెచ్ఎంసి ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన మణికొండకు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. జనాభా ప్రాతిపదికన జరిగిన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ నార్సింగి కన్నా ఎక్కువ జనాభా ఉన్న మణికొండకు రెండు డివిజన్లు కేటాయించడంతో పాటు మణికొండ పేరుకు మచ్చ తెస్తూ, పుప్పాలగూడ పేరు మొత్తానికి లేకుండా చేశారన్నారు.మణికొండ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనానికి నార్సింగి సర్కిల్ పేరు తగిలించడం ఇంతవరకు సమంజసం అన్నారు.ప్రస్తుతం దేశాన్ని ఏలుతున్న జాతీయ రాజకీయ పార్టీ మరియు రాష్ట్రములో ఏలుతున్న రాజకీయ పార్టీలు జతకుడి గత ఐదు సంవత్సరములు మణికొండను పాలు పంచుకొని పాలన సాగించి ఓరుగ బెట్టినది ఏమీలేదని అన్నారు. అందుకు గాను మణికొండ పేరు లేకుండా జరిగిన పరిణామాలకు స్థానిక కాంగ్రెస్ నాయకుల అసమర్థతనే కారణమన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని మణికొండలో ఓట్లు అడుగుతారన్నారు.అందుకుగాను రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో మణికొండ ప్రజలు ఓటు రూపంలో అధికారిక కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బండమీది మల్లేష్, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, సంపత్, సుమన్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ పి ఆద్వర్యంలో ధర్మ రక్ష దివస్





**పరిగి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ధర్మ ప్రసాద్ విభాగ్ స్వామి దయానంద బలిదాన్ దివస్ ధర్మ రక్ష దివస్ సందర్భంగా ఆదివారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సనాతన ధర్మం అనేది మన జీవన విధానం అని అలాగే మన పూర్వీకులు త్యాగాలతో తపస్సులతో ధర్మచరణతో చాలా అందించిన ఈ పవిత్రమైన హిందూ ధర్మాన్ని రక్షించడం కోసం కాపాడుకోవడం కోసం హిందువుల యొక్క కర్తవ్యాలను తెలియజేస్తూ హిందూ బంధువులందరూ ధర్మంతో న్యాయం లో గట్టిగా నిలబడాలని తెలియజేయడం జరిగింది. ఇంట్లో పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను తప్పకుండా తెలియజేయాలని అలాగే ప్రతి ఊరిలో హిందూ సమ్మేళనాలని జరపవలసిందిగా కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. అలాగే కార్యక్రమంలో హనుమాన్ చాలీసా పారాయణం చదవడం జరిగింది ధర్మం నిలబడితేనే సమాజం నిలుస్తుందని అలాగే హిందూ మేల్కొంటేనే భారతదేశం శక్తివంతం అవుతుందని ధర్మంనీ రక్షిస్తే అది మనల్ని కాపాడుతుందని హిందువులు యువకులు మహిళలు అందరు కూడా ప్రతి హిందూ సమ్మేళనంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వీహెచ్ పి ధర్మ ప్రసార్ రావు అలాగే వీహెచ్ పి ధర్మ ప్రసాద్, వేముల సతీష్, వీహెచ్ పి ధర్మ ప్రసార బుక్క శ్రీకాంత్, అలాగే వీహెచ్ పి ధర్మ ప్రచార ప్రముఖ్ ప్రచార్ ప్రముక్ మహేందర్ జి పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ ఉర్సు వేడుకలు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ మొయినుద్దీన్ కిస్తీ ఆర్.హెచ్. ఉర్సు ఈ షరీఫ్ ముబారక్ 814వ ఉత్సవాలను శనివారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ పతిమా నగర్, షేర్ గల్లీలో ఉన్న ఫాతిమా మసీదు, అబ్రార్ మసీదు సమీపంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉర్సు వేడుకలకు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఉర్సు ఉత్సవాలలో భాగంగా పేద ముస్లింలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ రాజా, ఫయాజ్ ఉల్లా, అడ్డుకురేసి, షర్ఫుద్దీన్, అంజద్, షాద్ ఖురేషి, ఉమర్ ఖురేషి సాహెబ్, అహమ్మద్, కబీర్, అజార్, నిషార్, బాబా ఖాన్, షకీల్, తాజ్, షహేన్షా బాయ్, జునేద్, ముక్తార్, సరఫరాజ్, ఒబేద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడల్లోకి తాండూర్ క్రీడాకారిణి

- అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక
- కోచ్ జగనాథ్ రెడ్డి ని అభినందించిన తల్లిదండ్రులు
- క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించిన కుటుంబ సభ్యులు





**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన సాయి సుదీష్ణ అనే క్రీడాకారిణి క్రికెట్‌లో స్పీడ్ బౌలర్గా రాణిస్తూ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపిక అయిందని కుటుంబ సభ్యులు రాంబ్రహ్మం, తల్లి కవిత, కోచ్ జగనథ్ రెడ్డిలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణానికి చెందిన రామ బ్రహ్మం, కవిత దంపతుల రెండో కూతురు అయినా సాయి సుదీష్ణ ప్రస్తుతం తాండూరు పట్టణంలోని భాషం జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతుందని చెప్పారు. చదువుతోపాటు క్రీడల్లో మక్కువ చూపిన సాయి సుదీక్ష సోదరుడికి క్రికెట్ పైఉన్న పట్టుదల ఇంతటి స్థాయికి రాణించేలా చేసిందని చెప్పారు. కోచ్ జగనాథ్ రెడ్డి స్థాపించిన సహారా క్రికెట్ అకాడమీ ద్వారా శిక్షణ పొందినట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో జరిగే అండర్ 19 బాలికల విభాగంలో జరిగే క్రికెట్ పోటీలలో ఆడే అవకాశం వచ్చిందన్నారు. గతంలో కూడ అండర్ 15,17 విభాగంలో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రబుల్స్ లో తలపడినట్లు చెప్పారు. వచ్చే ఏడాది 2026 మధ్యప్రదేశ్ శివపూరి లో జరిగే అండర్ 19 లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక జరిగినట్లు చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు అభిమానులు స్థానికులు వర్షం వ్యక్తం చేసి క్రీడాకారిణిని అభినందించారు.

## ఘనంగా బొల్లారం అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నప్రసాదం





**బోయిన్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** బొల్లారం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం మహా అన్నప్రసాద కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవ రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఎస్‌కేఆర్ టీం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల అభివృద్ధి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులు, అవి ఆలయ ప్రాంగణం వరకు ఎంతవరకు అమలు చేయనున్నారనే విషయాలపై అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. భక్తుల సౌకర్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులు సమన్వయంతో చేపట్టాలని నేతలు సూచించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులతో కార్యక్రమం భక్తి, సౌహార్ద వాతావరణంలో ముగిసింది.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం

- ఉప్పుగడ్డ తాండ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా
- గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా
- నూతన గ్రామపంచాయతీ భవనం కోసం ఏర్పాటు కు కృషి చేస్తా
- ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం అని ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. ఉప్పుగడ్డ తండా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తోపాటు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు. గ్రామ ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎంతో కాలంగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న సొంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని మా గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని లేని వారు కూడా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం లక్ష్యం అన్నారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మా గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అలాగే గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు సిసి రోడ్లు, డ్రైనేజ్,వాటర్, గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న సర్పంచ్ ఉద్దాల లలిత జైపాల్






**మోమిన్ పేట్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** స్థానిక సర్పంచుల ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న నూతన సర్పంచ్ ఉద్దాల లలితా జైపాల్. ఆదివారం మోమిన్ పేట్ మండల పరిధిలోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో ఉద్దాల శ్యామల యేసయ్య కుమారుని పెండ్లికి చిరు కానుకగా రూ, 10, 116 గ్రామస్తుల తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెండ్లి ఖర్చుల నిమిత్తం రూ.10,116 పెండ్లి కొడుకు కుటుంబని అందజేశారు అని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాట నిలబెట్టుకున్నారు అని గ్రామస్తులు సర్పంచ్ ను అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా సర్పంచి పదవికి పోటాపోటీ చేసి విజయం సాధించడం జరిగిందని అన్నారు సర్పంచ్ ఎన్నికలలో కొన్ని హామీలను ఇస్తానని మాట ఇవ్వడంతో అదే గ్రామంలో ఉద్దాల శ్యామల యేసయ్య కుమారుని వివాహం జరిగింది కానుకగా తన శాయశక్తుల కృషిచేసి ?10116 ఇవ్వడం జరిగిందన్నారు గ్రామంలో కులమత బేధాలు లేకుండా ఎవరి ఇంట్లోనైనా కుమారుడైన కూతురైన వివాహానికి వధువు అయితే 12, 116 వరుడు అయితే 10,116 రూపాయల కానుకగా పెండ్లి ఖర్చుల నిమిత్తం ఇస్తానని అన్నారు అని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి , మోహన్ ఆనందం గోపాల్ సాయిలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బృందావనం టౌన్షిప్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పార్థసారథి ఎన్నిక

- కాలనీ అభివృద్ధి కొరకు అందరితో కలిసి పని చేస్తా
- బృందావనం టౌన్షిప్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** కాలనీ అభివృద్ధి కొరకు అందరితో కలిసి పని చేస్తానని బృందావనం టౌన్షిప్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావనం కాలనీ టౌన్షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఉప్పునుంతల పార్థసారథినీ కాలనీ నాయకులు, ప్రజలు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు కాలనీ అధ్యక్షుడి బాధ్యతలు ఇచ్చి బాధ్యతను పెంచారని అన్నారు. తనకు ఈ బాధ్యతలు ఇచ్చిన కాలనీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకనుండి కాలనీలో ఎలాంటి సమస్య వచ్చినా బాధ్యతగా వ్యవహరిస్తారని అన్నారు. కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరితో సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధికి అందరం కలిసి ముందుకు నడవాలని సూచించారు. నూతన కమిటీలో అధ్యక్షుడుగా ఉప్పునుంతల పార్థసారథి, జనరల్ సెక్రటరీగా బండారి రోహిత్, ఉపాధ్యక్షుడుగా దామోదర్, జాయింట్ సెక్రెటరీగా సత్యనారాయణ, ట్రెసరర్‌గా కాటం అంజనీయులు, సమాచార సెక్రటరీగా జి.సుధాకర్, స్పోర్ట్స్ కల్చరల్ అక్టీవిటి సాంబశివ, ఎన్నికయ్యారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మేడిపల్లి శివాలయం ఆవరణలో మొక్కలు నాటిన హరిత సేన

మేడిపల్లి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ) మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని శివాలయం ఆవరణలో హరిత సేన సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ టీమ్ రాష్ట్ర సభ్యులు కమల్ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గత 8 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుందని



తెలిపారు. ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలాల వారిగా హరిత సేన విస్తరించి పనిచేస్తోందని వివరించారు. సామాన్య ప్రజల నుంచి సెలబ్రిటీ ల వరకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై కోట్ల సంఖ్యలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నూతన హరిత సేన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించి, హరిత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాస్, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, గ్రామ వార్డు సభ్యులు నూతన కమిటీ సభ్యులుగా చిన్న మాధవ్, గోపి రాజ్, అబ్దుల్ మజీద్, అబ్దుల్ రహీమ్, బియ్య నందు, శ్రీపతి సంజీవ్, రిటైర్డ్ ఆర్మీ ప్రకాష్, గ్రామ కో–ఆప్షన్ సభ్యులు ఆన్సర్,ఎండీ కరీం,రిజ్వన్ ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా దోడ రంజిత్ రెడ్డి ఏకగ్రీవం

కోరుట్ల రూరల్ , డిసెంబర్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి: కోరుట్ల మండలం లోని నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్ లు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా ధర్మారం గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు గా వెంకటపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ ని ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా దొడ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నిక కు



సహకరిచిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు కి , కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మండల లోని అన్ని గ్రామాల సర్పంచుల అందరి సహకారం తో గ్రామాల అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి,వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్, అయిలాపూర్ గ్రామ సర్పంచ్ ధ్యావనపెల్లి రామకృష్ణ, చిన్నమెట్టుపల్లి గ్రామ సర్పంచ్ మహమ్మద్ రహీం, కల్లూరు గ్రామ సర్పంచ్ చిట్నేని లత రమేష్, మోహనరావుపేట్ గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతికా నరేష్, తిమ్మాయిపల్లె గ్రామ సర్పంచ్ పల్లెపు సుమలత అశోక్ ,గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ రౌట్ల శ్రవంతి శ్రీకాంత్,జోగిన్ పెల్లి గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, పైడిమడుగు గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బూషనవేణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్రత్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది కాంగ్రెస్ నాయకులు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. దేశంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేసి అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణను కొనసాగిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్, నాయకులు భూతగడ్డ సంపత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరు శ్రీమాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాంసాని శ్రీనివాస్, తిరుమలేష్, భూపేంద్ర ఫణి, గంగుల రాకేష్, వెంకటేష్, రవి, అమిరిశెట్టి సతీష్, నదీమ్, మసూద్, హకీం, మేడగొని శ్రీనివాస్ గౌడ్, సంతోష్, దేవరకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,డిసెంబర్ 28,ప్రజాజ్యోతి ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. 2025 డిసెంబర్ 28 ఆదివారంరోజున టీచర్స్ భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కూడా వారే కాబట్టి ముఖ్యమంత్రి వారి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగింది కాబట్టి ప్రభుత్వ పాఠశాల స్థితిగతులు ఉపాధ్యాయుల సమస్యలు వారికి అవగాహన ఉందని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతోని టీచర్ ఎమ్మెల్సీ ల తోని మాట్లాడుతున్నారని అదేవిధంగా త్వరలోనే హెల్త్ కార్డులు ఉద్యోగ ఉపాధ్యాయులకు మంజూరు కాబోతున్నాయని వారన్నారు ఉపాధ్యాయ సంఘాల్లో పెద్ద సంఘమైన పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతుందని అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పుడు రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో సంప్రదిస్తున్నారని వారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయని వారన్నారు అదేవిధంగా టెట్ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం పైలెట్ గా మండలనికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రవేశపెట్టబోతుందని అన్నారు ప్రతి విద్య సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ బదిలీలు పదోన్నతులు జరిపించాలని వాటి వలన జీరో స్కూల్స్ బెడద తప్పుతుందని వారన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా కాలం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి డిఏ పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారి కోరారు అనంతరం 2026 టేబుల్ మరియు వాల్ కేలండర్లను శాసనసభ్యులు ఆవిష్కరించారు. ఈ మాసంలో పదవి విరమణ




పొందుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు ప్రముఖ విద్యావేత్త సరస్వతి శిశు మందిర్,వాణి సహకార జూనియర్ కాలేజ్ వ్యవస్థాపకులు కాసుగంటి సుధాకర్ రావు మృతికి సంతాపంగా ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం మాస పత్రిక సభ్యులు అబ్దుల్ జమీల్ ఏవియన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున కాంగ్రెస్ నాయకులు పెండం రాములు ఒడ్డి రామ్మోహన్ రావు శ్రీరామ్ బిక్షపతి దాసరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్,బాల్‌ల తో మత్తుకు చెక్

**- కోరుట్లలో యువతకు దిశ చూపిన అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ**

కోరుట్ల, డిసెంబర్ 28 ప్రజాజ్యోతి నేటి సమాజంలో యువత మత్తు పదార్థాల మాయలో పడిపోతున్న వేళ ఆట ఆయుధం, క్రీడే పరిష్కారం అనే నినాదంతో కోరుట్ల పట్టణంలో నిర్వహించిన అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ యువతకు కొత్త దారిని చూపింది. కాలేజ్ గ్రౌండ్ వేదికగా రోజుల తరబడి సాగిన ఈ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసి, క్రీడల ద్వారా సామాజిక బాధ్యతను గుర్తు చేసిన ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మోమిన్‌పుర జట్టు, షాహిద్ 11 జట్టు తలపడ్డాయి. ప్రతి బంతికి ఉత్కంఠ ప్రతి పరుగుకు ఉర్రూతలూగిన ప్రేక్షకులు చివరి వరకు శ్వాస ఆపుకుని చూసిన మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరుతో షాహిద్ 11 జట్టు విజేతగా నిలిచింది. ఓటమి ఎదురైనా మోమిన్‌పుర జట్టు పోరాట స్ఫూర్తి అందరి మనసులను గెలుచుకుంది. విజేతగా నిలిచిన షాహిద్ 11 జట్టుకు రూ. 80,000 నగదు బహుమతి,రన్నర్‌అప్‌గా నిలిచిన మోమిన్‌పుర జట్టుకు రూ. 40,000 నగదు బహుమతి అందజేశారు. అలాగే ఉత్తమ బ్యాట్స్‌మన్, బౌలర్, ఆల్‌రౌండర్‌లకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులు గా హాజరైన కోరుట్ల ఎస్సై చిరంజీవి, జీవితాలకు దిశ చూపించే ఒక గొప్ప ప్రయత్నం అని అన్నారు. అజార్ భాయ్ ఆలోచన,ఒక ఉద్యమం ఈ టోర్నమెంట్ కేవలం ఆటలకే పరిమితం కాలేదు యువత భవిష్యత్తుపై




విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు జరగడం గర్వకారణం. యువత గంజాయి, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడల వైపు అడుగులు వేయాలి. ఈ టోర్నమెంట్ యువత బాధ్యతతో ముందుకు వచ్చిన అజార్ భాయ్ ఆలోచన ఇది చెడు అలవాట్ల బారిన పడుతున్న యువతను క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ ఛాంపియన్ ట్రోఫీని నిర్వహించి, సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించారు. ముఖ్య అతిథులు, క్రీడాభిమానులు, పెద్దలు అజార్ భాయ్ పాటు టోర్నమెంట్ నిర్వాహక బృందాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. క్రీడలతోనే ఆరోగ్యకరమైన సమాజం ఈ టోర్నమెంట్ ద్వారా కోరుట్ల యువతకు,ఆటలే లక్ష్యంగా,ఆరోగ్యమేసంపదగా,క్రమశిక్షణే జీవితంగామార్చే సందేశం అందింది. అలాగే ఈ సందర్భంగా ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహడు అక్బరోద్దీన్ మాట్లాడుతు ఇది ఆరంభం మాత్రమే. కోరుట్ల యువతను చెడు మార్గాల నుంచి దూరం చేయడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన కాలేజ్ గ్రౌండ్ వద్ద రోజూ వేలాది మంది క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోరుట్ల చరిత్రలో ఒక సామాజిక ఉద్యమంలా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కోరుట్ల ట్రస్మా అధ్యక్షులు ఏం.ఏ బారి, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ముక్రం బైగ్, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుజాయిత్ అలీ, ఖలీల్ పాషా లు నిర్వాహకులు అర్షద్,రిజ్వాన్, సోనా,హస్సన్, సిరికొండ మస్జీద్ ఉపాధ్యక్షులు ముజీబ్, అత్తర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజేందర్ రెడ్డి ఘన విజయం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 28,ప్రజాజ్యోతి టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎల్లాల



రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించినట్లు ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి బెజ్జంకి సంపూర్ణ చారి తెలిపారు. ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో రాజేందర్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి బైరిరాజేష్ గౌడ్ పై 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడని తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్ తన సమీప ప్రత్యర్థి పన్నాల లక్ష్మారెడ్డి పై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. ఉపాధ్యక్షులుగా ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్ విజయం సాధించగా కోశాధికారిగా బోయినపల్లి శ్రీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కడార్ల రంజిత్, సంయుక్త కార్యదర్శులుగా బద్దం నారాయణరెడ్డి, గంటే మహేష్ లు విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ గంగాధర్ (హరీష్) ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు,ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ విజయం సాధించారు. కేయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి,జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ వ్యవహరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎన్నికల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఐక్యంగా ఉండి జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరారు.

## శ్రీ నగర్ కాలనీ లో నూతన బతుకమ్మ తెప్పనిర్మాణం.

వేములవాడ డిసెంబర్, 28:ప్రజాజ్యోతి. ఆదివారం రోజున మున్సిపల్ కమీషనర్ అన్వేష్ తో శ్రీనగర్ కాలనీ వాసులు నూతనముగా బతుకమ్మ తెప్ప నిర్మాణం చేయాలికోరారు, వేములవాడగల ములవాగులో బతుకమ్మ తెప్ప మాకు దాదాపు రెండుకిలోమీటర్లు దూరం లో ఉన్నది. మా శ్రీనగర్ కాలని బతుకమ్మ పండుగరోజు మా ఏరియా ప్రజలు అందరికి ఇబ్బందిగా ఉన్నది అని విజ్ఞప్తి చేయగా, మునిసిపల్ కమీషనర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి, ఏర్పాటు చేయమని అన్నారు. సంబందించిఅధికారులు సానుకూలంగా స్పదించారు. ఇట్టి



కార్యక్రమం లోకాలనీ నాయకులు పెరుక.శ్రీనివాస్, పెరుక. రవి, దాదె. రాజిరెడ్డి,పెరుక. దేవయ్య, మాధవచారీ,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు రెండవ రోజు కొనసాగింది. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 27 నుంచి 29 వరకు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్‌లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజు కార్యక్రమానికి రామగుండం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ యెల్లంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్కౌట్ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ ఎస్. జ్యోతి, ఎగ్జామ్స్ లీడర్ ఆఫ్ కోర్స్ ప్రమోదిని, అమరజ్యోతి పాల్గొన్నారు. అలాగే శ్రీ రామ విద్యానికేతన్, జెడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ హైస్కూల్, విశ్వభారతి స్కూల్, గాయత్రి హైస్కూల్ పెద్దపల్లి, కేజీబీవీ రామగిరి, ముత్తారం, పాలకుర్తి,




సుల్తానాబాద్, కాకతీయ స్కూల్ మంథని నుంచి 76 మంది గైడ్స్, 11 మంది గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ హెచ్‌ఎం శ్రీధర్ రాజు, రఘుసింగ్ తదితరులు పాల్గొని క్యాంపు నిర్వహణకు సహకరించారు.

## పిచ్చి మొక్కల కబ్జా నుంచి విముక్తి..

### వల్లభాపూర్ స్మశాన వాటికకు నూతన రూపు



వీణవంక, డిసెంబర్ 28, ( ప్రజాజ్యోతి ) వీణవంక మండలం వల్లభాపూర్ గ్రామంలోని స్మశాన వాటిక పిచ్చి మొక్కలు, అడవిచెట్లతో నిండి అసౌకర్యంగా మారిన పరిస్థితిని గమనించిన తెరాస నేత కామిడి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు. స్వయంగా చొరవ తీసుకుని స్మశాన వాటికలో ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగింపజేసి పరిశుభ్రత



కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల భావోద్వేగాలకు గౌరవం ఇస్తూ, చివరి సంస్కారాలకు ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమం చేపట్టినందుకు గ్రామస్థులు కామిడి శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆయన చర్య ప్రశంసనీయమని గ్రామస్తులు తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే.

వేములవాడ డిసెంబర్, 28:ప్రజ జ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పర్యవేక్షకులు రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, నరాల రాజు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమే మార్గం

- మత విద్వేషంతో రాజకీయాలు సమాజానికి నష్టం
- ఉపాధి హామీ చట్టాన్ని కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్ర
- జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క







**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలం ఒక్కటే మార్గం, కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే దేశ రక్షణ సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ వేడుకలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఈ దేశ సంపద, వనరులు దోపిడీకి గురవుతుంటే స్వాతంత్రం తీసుకువచ్చి ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మకమైన రోజు డిసెంబర్ 28 వివరించారు. ఈ దేశంలో కొన్ని శతాబ్దాలుగా మతాలు, కులాలు ఎలాంటి భేదం లేకుండా కలిసి జీవనం సాగిస్తున్నాయి కొందరు రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు, విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందవచ్చు కానీ అది సమాజానికి తీరని నష్టం చేకూరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ దేశ సంపద, వనరులు కార్పొరేట్ వ్యవస్థలకు వ్యక్తులకు పంచడానికి కాదని అన్నారు. గొప్ప ఆశయంతో ఉపాధి హామీ పథకానికి లక్ష కోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే స్వాతంత్రం వచ్చి ఆరు నెలలు తిరగకముందే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులు ఆయనను భౌతికంగా నిర్మూలించారు కానీ ఆయన ఆలోచనను నిర్మూలించలేరని డిప్యూటీ సీఎం అన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం, ఈ పథకాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎండగట్టేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పేదల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ దేశానికి,రాష్ట్రానికి సమాజంలోని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేశాయో వివరించేందుకు జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలని డిప్యూటీ సీఎం కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి, కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచాలని, కండువాలు ధరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత ప్రజాస్వామ్య పునాదులపై, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశము ఎదగడానికి కారణమైన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఆనాటి నుంచి ఈరోజు వరకు పరిపాలనే కాకుండా సామాజిక మార్పునకు కూడా కాంగ్రెస్ పార్టీ పునాదులు వేసింది, అసమానతలు తొలగించి లౌకికవాదం, మహిళా సాధికరత,అంటరానితనం నిర్మూలన, ప్రతి పౌరునికి ఓటు హక్కు, తన ప్రభుత్వాన్ని తనే ఎన్నుకునే అవకాశాలను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అలాంటి గొప్ప పార్టీ పుట్టినరోజు ఈరోజు అని డిప్యూటీ సీఎం వివరించారు. దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనీసం గుండుసూది కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఆ పరిస్థితి నుంచి బయటికి వచ్చి హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే పరిస్థితి ఈరోజు వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని డిప్యూటీ సి ఎం అన్నారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేందుకు 20 సూత్రాల కార్యక్రమం, జమిందార్లు, జాకిర్దారులు, పెత్తందార్ల చేతుల్లో భూములు పెట్టుకుని పేదలకు నరకయాతన చూపిస్తుంటే భూ సంస్కరణల ద్వారా లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను బ్యాంకులు జాతీయం చేసి సామాన్యుడు కూడా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కలిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని డిప్యూటీ సీఎం అన్నారు. పాలనలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆర్టిఐ చట్టం, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని యుజిసి ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. నవోదయ విద్యాలయాలు, సైంటిఫిక్ టెంపర్ మెంట్ ఈ దేశంలో నిలబడేందుకు సైన్స్ మరియు టెక్నాలజీ ముందు భాగంలో ఉండాలని నెహ్రూ కాలం నుంచి రాజీవ్ గాంధీ వరకు అనేక వ్యవస్థలను ఈ దేశంలో ఏర్పాటు చేశారు అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలతో పోటీపడి ఎందుకు ఐఐటీలు, ఐఐఎంలు కాంగ్రెస్ పాలనలోనే స్థాపించబడ్డాయి, అమెరికాలోని ప్రముఖ టెక్ కంపెనీల సీఈవోలుగా భారతీయులు రాణిస్తున్నారు అంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఐఐఎం వంటి మేనేజ్మెంట్ సంస్థలే కారణమని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు, ప్రతి పౌరునికి ఆహారం అందించే నైతిక హక్కు వంటి చట్టాలు కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి అన్నారు. కూలి రేట్లు పెంచాలని ఈ దేశంలో దశాబ్దాలుగా ఉద్యమాలు, రక్తపాతం జరుగుతుంటే ఒక చుక్క రక్తపు బొట్టు కింద పడకుండా మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని ప్రతి గ్రామంలో తీసుకువచ్చి కనీస వేతనం 100 నుంచి 150 రూపాయల వరకు ఉండాలని చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీని అని డిప్యూటీ సీఎం అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశ నిలబడడానికి అవసరమైన రాజ్యాంగాన్ని అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే, పాకిస్తాన్ మయన్మార్ వంటి దేశాల్లో పరిపాలనను ఆర్మీ చేతిలోకి తీసుకోవడం, ప్రధానులు హత్యకు గురి కావడం వంటి సంఘటనలు జరుగుతుంటే మనదేశంలో మాత్రం ఎన్నికల తర్వాత ఎవరు గెలిస్తే వారు ఎటువంటి వివాదం లేకుండా అధికారం మార్పిడి జరుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటీ సీఎం తెలిపారు. ఓటు హక్కును రక్షించుకోవడం మనందరి బాధ్యత భారతజాతి ఔన్నత్యం కోసం కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరుగుతుంటే పార్లమెంట్లో బలం లేకపోయినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సాధికారత,బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న తలంపు, ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ ద్వారా నిధుల కేటాయింపు, ఒకరిని మరొకరు ప్రేమించుకుని అసమానతలు లేకుండా ఎదగాలనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశ సమగ్రత, సమైక్యత కోసం గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన ఇంచార్జి సుభాష్ ఎక్కర,చోటా బాబా,వడ్డేబోయిన నరసింహారావు,యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం,యర్రం బాలగంగాధర్ తిలక్,దొండపాటి వేంకటేశ్వరరావు,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రంగా జనార్ధన్,ముడుముంతల గంగరాజు యాదవ్, ముళ్ళపూడి సీతారాములు,కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,మట్టూరి వేంకటేశ్వరరావు, మరియు జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### కొత్తూరు నూతనపాలక

## వర్గాన్ని అభినందించిన మంత్రి తుమ్మల

– అభివృద్ధి మంచిగా చేయండి: చిరస్థాయిలో నిలిచిపోవాలి తుమ్మల



**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన,నూతన పాలక వర్గాన్ని తెలంగాణ రాష్ట్ర శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి వార్డు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేసి,మీ మీద నమ్మకంతో గెలిపించుకున్నారు కాబట్టి, వారికి మంచి సేవలు అందించి,కొత్తూరు గ్రామ అభివృద్ధి చిరస్థాయిలో నిలిచేలా సేవలు చేయాలని సూచించారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### ఎల్ ఐజి ఫ్లాట్ల పై

## సందేహాల నివృత్తి అవగాహన

– సోమవారం శ్రీరాంనగర్‌కు హౌసింగ్ బోర్డు అధికారులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక వశా సింగ్ బోర్డు ఆధ్వర్యంలోని ఎల్ ఐ జి ఫ్లాట్ల విక్రయాలు కేటాయింపు ప్రక్రియపై అవగాహన కల్పించడానికి శ్రీరాం నగర్ లోని హౌసింగ్ బోర్డు ప్రాజెక్టు సైట్ వద్ద సోమవారం నాడు అధికారులు అందుబాటులో ఉండనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఖమ్మంకు వస్తున్నారని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ వి.రమణారెడ్డి , బోర్డు కార్యదర్శి శ్రీమతి ఎస్. విమలా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అధికారుల బృందం సోమవారం ఉదయం (డిసెంబరు 29 వ తేదీ) 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గం. లవరకు అందుబాటులో ఉంటారు. ఖమ్మం శ్రీరాం నగర్ లో హౌసింగ్ బోర్డు, ప్రేవేటు భాగస్వామ్యంతో నిర్మించిన అపార్ట్ మెంట్ లలో ని ఫ్లాట్లను అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజలకు విక్రయించాలని నిర్ణయించి నోటిఫికేషన్ విడుదల చేశారు. మార్కెట్ కంటే తక్కువ ధరల్లో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి వస్తున్న ఈ ఫ్లాట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, కేటాయింపు పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి, స్థానికుల సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారుల బృందం ఖమ్మంలో అందుబాటులో ఉండనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఫ్లాట్ల కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,సందేహాలను నివృత్తి చేసుకోవాలని బోర్డు కార్యదర్శి విజ్ఞప్తి చేశరు.

### మార్క్ లిన్‌కు నివాళులర్పించిన రెడ్డెం

## వీరమోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి



**తల్లాడ, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘసాని హరిబాబు, నిర్మల దంపతుల కుమారుడు మార్క్ లిన్ గత ఏడాది మృతి చెందిన విషయం విధితమే. ఆదివారం ఆయన వర్ధంతి గ్రామంలోని స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఏడిఈ కెనడి, నాయకులు రెడ్డెం నారాయణరెడ్డి, బాలిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సంఘసాని శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## ఆదివారం కరుణగిరి క్రీస్తు జయంతి జూబ్లీ ముగింపు వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ఉమ్మడి జిల్లా నుండి హాజరుఐన మత గురువులు. ప్రత్యేక ప్రార్థనలు కోసం ముస్తబు చేసినకరుణగిరి పుణ్యక్షేత్రం. క్రీస్తు ప్రభువు భూలోకానికి వచ్చి 2025 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా క్రైస్తవ మత పెద్ద ఆయన పోపు ఈ సంవత్సరానిని జూబ్లీ సంవత్సరముగా ప్రకటించి సంవత్సరం మొత్తం వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చిన దానిలో భాగంగా ప్రపంచం మొత్తం ఈ వేడుకలను నిర్వహించినది ప్రపంచం మొత్తం ఈ వేడుకలను క్రైస్తవ సోదరులు నిర్వహించినారు. ఇందుకోసం ఈ సంవత్సరం కాలం వివిధ విభాగాలు వేడుకలను నిర్వహించినారు. క్రైస్తవ గురువులు, మటకన్యలు బ్రదర్లు మహిళలు ,యువత, గృహస్థ క్రైస్తవులు, లిజన్ ఆఫ్ మేరీ, అనేక విభాగాలు ఈ యొక్క వేడుకలను నిర్వహించి ఈ ముగింపు వేడుకలకు సిద్ధపడినారు. ఈ ప్రత్యేక ప్రార్థనలు ప్రపంచంలో ప్రపంచంలో లో శాంతి,సమాధానాలు కలిగి ఉండాలని,సమాజంలో హింసలకు తావు లేకుండా యుద్ధాలు ,కరువులు లేకుండా ప్రజలంతా సోదర భావన తో కక్షలు , అసూయ ద్వేషాలు ,లేకుండా గడపాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని ప్రత్యేక ప్రార్థనలు , సమిష్టి దివ్య పూజ నిర్వహించటం జరుగుతుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సర్పంచులుగా, ఉప సర్పంచులుగా గెలిచిన వారిని, 25 సంవత్సరములు గా ఉపదేశులు గా సేవలందించిన వారికి ఘన సన్మానము చేసినారు. విశ్వ గారు ఈ కార్యక్రమ అధినేతగా ఖమ్మం నేత్రాసన పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ సాగిలి ప్రకాష్ నిర్వహించినారు. వీరితోపాటు ముఖ్యులైన ఫాదర్ లు ఐజాక్ , ఫాదర్ సురేష్, ఫాదర్ విజయ్ ఫాదర్ కొమ్ము అంతోని ఫాదర్ జార్జ్స్ ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్, వికార్ జనరల్ తప్పట శౌరి,వివిధ చర్చిలకు సంబంధించిన ప్రతినిధులు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరము సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా సంవత్సరం కాలంలో వివిధ ప్రాంతాలలో జరిగిన ఫోటో ప్రదర్శన జరిగినది.

### డబల్ బెడ్ రూమ్ వాళ్లకు

## అండగా ఉంటాం: ఎమ్మెల్యే రాగమయి

– సిసిరోడ్డుకు, డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజా జ్యోతి)** గత ప్రభుత్వ హయాంలో అయ్యప్ప స్వామి ఆలయ వద్ద ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ లకు కనీస సౌకర్యాలు లేకుండా డ్రైనేజీ వ్యవస్థ,రోడ్డు వ్యవస్థ ఏమీ లేకుండా ఇవ్వటంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతుండటంతో, విషయాన్ని స్థానిక సత్తుపల్లి శాసన సభ్యురాలకు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు తెలియజేశారు. ఆమె స్వయంగా అక్కడికి వెళ్లి ఏమేమి సౌకర్యాలు కావాలని అడిగి వివరాలు తెలుసుకొని ఆదివారం రూ..50 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు,రూ..26 లక్షల రూపాయలు తో శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేపిస్తామని వాళ్లకు హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, మీరందరూ రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండి మంచి మెజారిటీ రావాలని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువకాలంలోనే 400 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు మంజూరు చేసిన ఘనత మనకే దక్కిందని, తర్వాత ఇల్లు లేని వాళ్లకు స్థలం చూపించి ఇల్లు కట్టిస్తామని తెలియజేశారు. సింగరేణి కాలవను రూ.4.5 కోట్లతో పూర్తిగా మట్టి పోపించామని, దానిని నిరుపేదలకు ఇచ్చే విధంగా కార్యాచరణ జరుగుతుందని అన్నారు. మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే భవిష్యత్తులో ఇంకా మంచి అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## నూతన వధువుకు మట్టా, మధుబాబు ఆశీర్వాదం



**సత్తుపల్లి డిసెంబర్28(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల గట్టుబజార్ కి చెందిన కోపరేటివ్ డైరెక్టర్ ఊకె చలమారావు కుమార్తె రమ వివాహ ప్రధానం కార్యక్రమం ఆదివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) హాజరై నూతన వధు వును ఆశీర్వదించినారు. ఆయన వెంట కోలగట్ల చిన్నారావు, కావేటి అప్పారావు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# ప్రహ్లాద్ వెల్లేల అనే పేరుతో ఐబొమ్మ రవి చలామణి

## మారుపేరుతో పేరుతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి!

ఐబొమ్మ నిర్వాహకులు ఇమ్మడి రవి కేసులో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు కీలక విషయాలను తెలుసుకున్నారు. ఇమ్మడి రవి తన గుర్తింపును దాచుకునేందుకు ప్రహ్లాద్ వెల్లేల పేరుతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్టు పోలీసులు గుర్తించారు. అయితే అతనెవరని ప్రశ్నించగా.. ప్రహ్లాద్ తన రూమ్‌మెంట్ అని రవి విచారణలో చెప్పాడు. దీంతో ప్రహ్లాద్ బెంగళూరులో ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అతన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చారు.ఇమ్మడి రవి ముందే అతన్ని విచారించారు. అయితే అతను షాకింగ్ విషయాలు బయటపెట్టాడు. అసలు ఈ ఇమ్మడి రవి ఎవరో తనకు తెలియదని.. తన పేరుతో పాన్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నారనే విషయం తెలియగానే తాను షాకయ్యానని తెలిపినట్టు సమాచారం.అయితే ఈ ప్రహ్లాద్ అనే వ్యక్తి ప్రస్తుతం బెంగళూరులోని ఒక సాఫ్ట్ వేర్ ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తున్నట్టు తెలుస్తుండగా.. ఇమ్మడి రవి ప్రహ్లాద్ డాక్యుమెంట్స్ దొంగలించి. వాటి సహాయంతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి మరిన్ని విషయాలను రాబట్టేందుకు పోలీసులు మరోసారి రవిని కస్టడీకి తీసుకోనున్నట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ భారతదేశ ఆత్మకు గొంతుక

## కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ

కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. దిల్లీలోని ఇందిరాభవన్‌లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. "ఈ రోజు



భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు.మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. దిల్లీలోని ఇందిరా భవన్‌లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా శశిథరూర్ సమాధానమిచ్చారు."మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు."బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్‌సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్‌లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్‌లో శశిథరూర్ పోస్ట్ చేశారు.

# జనవరి 1 నుంచి నుమాయిష్-2026

## 45 రోజుల పాటు కొనసాగనున్న ఎగ్జిబిషన్

నగరవాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్) తేదీలు ఖరారయ్యాయి. 85వ అఖిల భారత పారిశ్రామిక వస్తు



ప్రదర్శన-2026 వివరాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు వెల్లడించారు. జనవరి 1న ప్రారంభమయ్యే ఈ ప్రదర్శన, ఫిబ్రవరి 15 వరకు మొత్తం 45 రోజుల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కలిసి ప్రారంభిస్తారని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు, శని, ఆదివారాల్లో రాత్రి 11 గంటల వరకు నుమాయిష్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈసారి ప్రవేశ టికెట్ ధరను రూ.50గా నిర్ణయించినట్లు చెప్పారు. ఐదేళ్ల లోపు పిల్లలకు ప్రవేశం ఉచితమని స్పష్టం చేశారు. మొత్తం 1,050 స్టాళ్లకు అనుమతులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని ఆయన అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.






# ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఉండాలన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌ను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన మోదీ.. జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్ పట్ల మన నిబద్ధతను బలోపేతం చేయాల్సి ఉందన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఆర్థిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి దేశీయ తయారీ కోసం 100 ఉత్పత్తులను గుర్తించాలని సూచించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించనున్న జాతీయ తయారీ మిషన్‌కు అన్ని రాష్ట్రాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. తయారీని ప్రోత్సహించడం, సులభతర వ్యాపారాన్ని పెంచడం వల్ల భారత్‌ను ప్రపంచ సేవల దిగ్గజంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా భారత్‌ను సృష్టించేందుకు రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని రాష్ట్రాలను ఆదేశించారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడం, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో ఈ సమావేశం ఓ నిర్ణయాత్మక అడుగుగా అభివర్ణించారు. వికసిత్ భారత్ కోసం మానవ మూలధనం అనే థీమ్‌ను ఈ ఏడాది రూపొందించినట్లు తెలిపారు. ఇండియాను ఆత్మనిర్భర్‌గా మార్చడానికి, పేదలకు సాధికారత కల్పించడానికి అందరూ సమిష్టిగా పని చేయలన్నారు. భారత్ యువత బలంతో నడిచేదని, వీరిని శక్తివంతం చేయడం ప్రభుత్వ కీలక ప్రాధాన్యతగా మిగిలిపోయిందని ప్రధానమంత్రి అన్నారు. దేశం ప్రధాన ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడం వైపు స్థిరంగా అడుగులు వేస్తున్న సమయంలో ఈ సమావేశం జరుగుతోందన్నారు. ఉన్నత విద్యలో అధిక నాణ్యత గల ప్రతిభను సృష్టించడానికి విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత జీవనోపాధి కోసం పర్యాటకం భారీ పాత్ర పోషించగలదన్నారు. భారత్ గొప్ప వారసత్వం, చరిత్రను కలిగి ఉందని, ప్రపంచ పర్యాటక ప్రదేశాలలో అగ్రస్థానంలో ఉండే అవకాశం ఉందని మోదీ అన్నారు. కాగా డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఢిల్లీలో ఈ సెక్రటరీల సమావేశం జరిగింది. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ గురించి ఇందులో సుదీర్ఘంగా చర్చించారు.



# అభిమానులకు పెద్ద నిరాశే..

ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్ క్రికెట్ అభిమానులకు విందు భోజనాన్ని వడ్డిస్తోంది. ముఖ్యంగా టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు దేశవాళీ క్రికెట్లోకి రావడం, వారితో పాటు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ రికార్డుల వర్షం కురిపించడంతో ఈ టోర్నీపై ఆసక్తి పెరిగింది. అయితే సోమవారం (డిసెంబర్ 29) నుంచి ప్రారంభం కానున్న మూడో రౌండ్ ఎలైట్ గ్రూప్ మ్యాచ్‌లకు ఈ ముగ్గురు స్టార్ ఆటగాళ్లు అందుబాటులో ఉండటం లేదు. ఇది ఆయా జట్లకే కాకుండా వారి ఆటను చూడాలనుకుంటున్న అభిమానులకు కూడా పెద్ద నిరాశే అని చెప్పాలి.ఢిల్లీ తరపున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ.. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. మొదటి మ్యాచ్‌లో 131 పరుగులతో అద్భుత సెంచరీ బాదిన కోహ్లీ, రెండో మ్యాచ్‌లో 77 పరుగులతో రాణించి ఢిల్లీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే సౌరాష్ట్రతో జరగనున్న మూడో రౌండ్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడటం లేదు. దీనికి ప్రధాన కారణం ముందస్తు ఒప్పందమే. సెలెక్టర్లతో జరిగిన చర్చల ప్రకారం, కోహ్లీ కేవలం మొదటి రెండు మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉంటానని స్పష్టం చేశాడు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ ఢిల్లీ క్యాంప్‌ను వీడి ముంబై చేరుకున్నాడు. కోహ్లీ స్థానంలో యువ ఆటగాడు యశ్ ధుల్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉండగా.. రిషభ్ పంత్ జట్టు పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది. మరోవైపు ముంబై జట్టు తరఫున బరిలోకి దిగిన రోహిత్ శర్మ కూడా తనదైన శైలిలో మెరిశాడు. సిక్కింపై కేవలం 94 బంతుల్లో 155 పరుగులు బాది 'హిట్ మ్యాన్' అనిపించుకున్నాడు. అయితే ఉత్తరాఖండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో దురదృష్టవశాత్తు డకౌట్ అయ్యాడు. ఛత్తీస్‌గఢ్‌తో జరగనున్న మూడో రౌండ్ మ్యాచ్‌కు రోహిత్ అందుబాటులో ఉండటం లేదు. ముంబై సెలెక్టర్లు రోహిత్‌ను కేవలం మొదటి రెండు మ్యాచ్‌లకే ఎంపిక చేయడమే దీనికి కారణం. పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని లేదా వ్యక్తిగత కారణాల వల్ల రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రోహిత్ స్థానంలో స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ముంబై జట్టులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక ఈ టోర్నీలో అందరి దృష్టిని ఆకర్షించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రయాణం మరో మలుపు తిరిగింది. బీహార్ తరఫున ఆడుతూ అరుణాచల్ ప్రదేశ్‌పై 190 పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన వైభవ్.. ఇకపై ఈ టోర్నీలో కనిపించడు. దానికి కారణం అతనికి లభించిన అరుదైన గౌరవం. వైభవ్ భారత అండర్-19 ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యాడు. అంతేకాకుండా జనవరి 3 నుంచి దక్షిణాఫ్రికాలో ప్రారంభం కానున్న యూత్ వన్డే సిరీస్‌కు అతడిని కెప్టెన్‌గా నియమించారు. దీని కోసం వైభవ్ సూర్యవంశీ జాతీయ క్యాంప్‌లో చేరాల్సి ఉండటంతో విజయ్ హజారే ట్రోఫీని వీడాల్సి వచ్చింది. ఈ ముగ్గురు కీలక ఆటగాళ్లు లేకపోవడం వల్ల ఢిల్లీ, ముంబై, బీహార్ జట్ల బ్యాటింగ్ బలం కొంత తగ్గినట్లు అనిపించినా, యువ ఆటగాళ్లకు ఇది ఒక గొప్ప అవకాశం. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, యశ్ ధుల్ వంటి వారు సీనియర్ల స్థానాలను ఎలా భర్తీ చేస్తారో చూడాలి. అలాగే భారత అండర్-19 జట్టును వైభవ్ సూర్యవంశీ ఎలా నడిపిస్తాడో అని దేశవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కోహ్లీ టెస్ట్ క్రికెట్లోకి తిరిగి రావాలి

## మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ

టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్లో పరుగుల వరద పారిస్తున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాపై వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలు బాదిన విరాట్ కోహ్లీ.. విజయ్ హజారే ట్రోఫీలోనూ ఢిల్లీ తరపున ఒక సెంచరీ, ఓ హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. అయితే విరాట్ కోహ్లీ 2025 మే నెలలో టెస్ట్ క్రికెట్‌కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను ఇప్పటికీ బాధిస్తూనే ఉంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్లోకి తిరిగి రావాలని మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఆకాంక్షించారు. కోహ్లీని '24 క్యారెట్ల బంగారం'తో పోలుస్తూ సిద్ధూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కింగ్ కోహ్లీ గురించి గొప్పగా రాసుకొచ్చారు.





కొత్త సంవత్సరం సందర్భంగా దేవుడు తనకు ఒక వరం ఇస్తే ఏం కోరుకుంటానో ఆయన వివరించారు."భగవంతుడు నాకు ఒక వరం ఇస్తే.. విరాట్ కోహ్లీని రిటైర్మెంట్ వెనక్కి తీసుకునేలా చేసి మళ్లీ టెస్టు క్రికెట్ ఆడేలా చేయమని అడుగుతాను. 150 కోట్ల జనాభా గల దేశానికి దీనికంటే గొప్ప సంతోషం ఏముంటుంది? కోహ్లీ ఫిట్‌నెస్ 20 ఏళ్ల కుర్రాడిలా ఉంటుంది. అతడు స్వచ్ఛమైన '24 క్యారెట్ల బంగారం' లాంటివాడు." అని సిద్ధూ పేర్కొన్నారు.ఇటీవల స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో ఘోర పరాజయం పాలైంది. కష్టకాలంలో జట్టును ఆదుకునే విరాట్ కోహ్లీ వంటి ప్లేయర్ లేకపోవడం జట్టుపై స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానులు కూడా విరాట్ కోహ్లీని తిరిగి టెస్టుల్లోకి రావాలని కోరుతున్నప్పటికీ, తాను ఇకపై భారత్ తరపున కేవలం ఒక్క ఫార్మాట్ (వన్డే) మాత్రమే ఆడతానని కోహ్లీ స్పష్టం చేశారు.టెస్టు క్రికెట్‌లో భారత్ తరపున అత్యంత విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ. కోహ్లీ సారథ్యంలో భారత్ 40 టెస్టుల్లో విజయం సాధించింది. ఆస్ట్రేలియా గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. స్వదేశంలో కోహ్లీ కెప్టెన్సీలో భారత్ కేవలం రెండే రెండు టెస్టుల్లో ఓడిపోవడం విశేషం. ప్రస్తుతం డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ తన తదుపరి టెస్ట్ సిరీస్‌ను ఆగస్టు 2026లో శ్రీలంకతో ఆడనుంది. అప్పటికైనా కోహ్లీ తన నిర్ణయాన్ని మార్చుకుంటాడేమోనని సిద్ధూతో పాటు కోట్లాది మంది అభిమానులు ఆశిస్తున్నారు.

# ఎర్నాకుళం అగ్నికి ఆహుతి

మొదటిపేజీ తరువాయి..

వ్యాపించాయి. రాత్రి 1.30గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. రైలులోని ప్యాంట్రీ కారుకి పక్కపక్కనే ఉన్న బీ1, ఎం2 ఏసీ బోగీల్లో మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన లోకో పైలట్లు ఎలమంచిలి సమీపంలోని రైల్వే స్టేషన్‌లో రైలును నిలిపేశారు. వెంటనే అగ్నిమాపక



సిబ్బంది సమాచారం అందించారు. దీంతో రైలులోని ప్రయాణికులు భయాందోళనలతో రైలు దిగి స్టేషన్‌లోకి పరుగులు పెట్టారు. అయితే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకునే లోపే 2 బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్టేషన్ మొత్తం దట్టమైన పొగ వ్యాపించడంతో పరిసర ప్రాంతాలు భీతావహకంగా కనిపించాయి. అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అనకాపల్లికి నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చిన ఈ ట్రైన్.. అక్కడి నుంచి బయలుదేరి నర్సింగబల్లి మీదగా వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. బీ1 ఏసీ బోగీ బ్రేకులు పట్టేయడంతో మంటలు వ్యాపించినట్లు తెలుస్తుంది. ఈ ఘటనలో బీ1 బోగీలో ఒకరు సజీవ దహనం అయ్యారు. మృతుడిని విశాఖకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70)గా గుర్తించారు. మిగతా ప్రయాణికులు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. అయితే ప్రయాణికులు సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. దాదాపు రెండు 2 మంది ప్రయాణికుల ఆహాకారలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో విశాఖ-విజయవాడ మార్గంలో రైళ్లన్నీ రద్దు చేశారు. అర్ధరాత్రి 3.30 గంటల తర్వాత మరొక రైలులో ప్రయాణికులను తరలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# సిగాచీ పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఘోర ప్రమాదంలో 54 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 8 మంది వరకు కార్మికులు, సిబ్బంది మృతదేహాలకు సంబంధించి ఒక్క ఎముక కూడా దొరకకపోవడం అత్యంత విషాదకరం.సంగారెడ్డి పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఫార్మా యూనిట్‌లో జూన్ 30న షార్ట్ సర్క్యూట్ అయి, ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పరిశ్రమలో పని చేస్తున్న సిబ్బంది, కార్మికులు సహా 54 మంది ప్రాణాలు కోల్పోయారు. మంటలు అంటుకుని, బయటకు వెళ్లే అవకాశం లేక మంటల్లో కాలి బూడిదయ్యారు. కొన్ని రోజులపాటు అక్కడ సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ టీమ్ చివరకు 46 మంది వరకు మృతదేహాలు, శరీర ఆనవాళ్లు వెలికితీశారు. కానీ 8 మంది కార్మికుల మృతదేహాలకు సంబంధించి చిన్న ఎముక కూడా వారికి ఇవ్వలేదని తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణలో యాజమాన్యం నిర్లక్ష్యం, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగిందని నిర్ధారించారు. ఈ క్రమంలో ఘటన జరిగిన 6 నెలలకు సిగాచీ సంస్థ సీఈవో అమిత్‌రాజ్‌ను బాధ్యుడిగా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967